


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 29-07-2021 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 44 సంచిక : 273 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## విశాఖ జిల్లా నూతన కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన డా.ఎ.మల్లిఖార్జున



విశాఖపట్నం : విశాఖపట్నం , జిల్లా కలెక్టరు గా డా. ఎ . మల్లిఖార్జున బుధవారం ఉదయం బాధ్య తలు స్వీకరించారు. ఈ సందర్భముగా జిల్లా జాయింట్ కలెక్టర్ లు ఎం. వేణుగోపాల్ రెడ్డి, పి.అరుణ్ బాబు, కల్పనా కుమారి, ఆర్.గోవింద రావు, పలువురు జిల్లా అధికారులు

తరువాయి 2లో..

## రోజుకు 3 వేల చొప్పున ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు విడుదల



తిరుమల: శ్రీవారి దర్శన టికెట్ల కోటాను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పెంచింది. కరోనా రెండో దశ వ్యాప్తి నేపథ్యంలో మార్చి నుంచి దర్శనాల సంఖ్య గణనీయంగా తగ్గించిన విషయం తెలిసిందే. నాలుగు నెలల పాటు 5 వేల టికెట్లు మాత్రమే

తరువాయి 2లో..

## ఆశలు రేపుతున్న దీపిక



టోక్యో: పురుషుల ఆర్చరీలో నిరాశే ఎదురవ్వగా మహిళల విభాగంలో మాత్రం ప్రపంచ నంబర్ వన్ దీపికా కుమారి ఆశలు రేపింది. తొలి నాకౌట్ పోరులో భూటాన్‌కు చెందిన కర్మను 6-0 తేడాతో చిత్తు చేసింది. కీలకమైన ప్రీక్వార్టర్స్‌లో మాత్రం కాస్త శ్రమించింది. ఏకంగా ఐదు సెట్లు ఆడాల్సి వచ్చింది. అమెరికా అమ్మాయి జెన్నిఫర్ ఫెర్నాండెజ్‌ను

తరువాయి 2లో..

# వ్యాక్సినేషన్ వేగవంతం చేయాలి

- కాన్సన్‌ట్రేటర్లు, డీటైప్‌సిలెండర్లు, ఆక్సిజన్ ప్లాంట్ల నిర్వహణపై శ్రద్ధ వహించాలి
- ఏపీఎంఎస్‌ఐడీసీలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటుచేయాలి

### కోవిడ్ నివారణ చర్యలపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష



తాడేపల్లి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం కరోనా వైరస్ నివారణ చర్యలపై తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాక్సినేషన్ వేగవంతం చేయడంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. థర్డ్ వేవ్ వస్తే తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ.. "కాన్సన్‌ట్రేటర్లు, డీటైప్‌సిలెండర్లు, ఆక్సిజన్ ప్లాంట్ల నిర్వహణపై శ్రద్ధవహించాలి. దీనికోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. పీహెచ్‌సీల్లో ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు ఉంచాలి. జిల్లాల వారీగా వీటి నిర్వహణ కోసం ప్రత్యేకంగా సిబ్బందిని నియమించాలి. ఏపీఎంఎస్‌ఐడీసీలో ప్రత్యేక సెల్‌ను ఏర్పాటుచేయాలి" అని అధికారులను ఆదేశించారు.

అనంతరం ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్ల ఏర్పాటుపై సమీక్షలో.. "100 బెడ్లు ఉన్న ఆస్పత్రుల్లో ఆక్సిజన్

తరువాయి 2లో..

# ఫలించిన వైఎస్సార్‌సీపీ ఎంపీల పోరాటం

### కేంద్ర జలశక్తి మంత్రితో వైఎస్సార్ సీపీ ఎంపీల భేటీ విజయవంతం

### సవరించిన అంచనాలకు రూ.47,725 కోట్ల మంజురుకు ఆమోదం



న్యూఢిల్లీ: వైఎస్సార్‌సీపీ ఎంపీలు బుధవారం కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను కలిశారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టు సవరించిన అంచనాలు ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా... నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం పునరావాస ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. భేటీ అనంతరం వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ నేత, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు అథారిటీని హైదరాబాద్ నుంచి రాజమండ్రికి తరలించాలని, ఎటువంటి షరతులు లేకుండా నిధులు

తరువాయి 2లో..

### బ్యాంకులపై మారటోరియం ఉన్నా..

## డిపాజిట్లకు రూ.5లక్షల బీమా



దిల్లీ: ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బ్యాంకులకు చెందిన ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) మారటోరియం విధించినా బ్యాంకు ఖాతాదారులకు కూడా డిపాజిట్ బీమా వర్తిస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ మేరకు డీఐసీజీసీ(డిపాజిట్ ఇన్స్యూరెన్స్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్) చట్ట సవరణకు కేంద్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. అందుకు సంబంధించిన వివరాలను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బుధవారం వెల్లడించారు. తాజా సవరణలతో డీఐసీజీఐ ద్వారా 98.3 శాతం ఖాతాదారులు లబ్ధి పొందుతారని అన్నారు. బ్యాంకులపై మారటోరియం విధించిన 90

తరువాయి 2లో..

## స్మృతి ఇరానీని కలిసిన వైఎస్సార్‌సీపీ మహిళా ఎంపీలు



న్యూఢిల్లీ : వైఎస్సార్ సీపీ మహిళా ఎంపీలు బుధవారం కేంద్రమంత్రి స్మృతి ఇరానీని కలిశారు. దిశ బిల్లు అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం వారు మాట్లాడుతూ.. " హోంశాఖ, న్యాయశాఖలకు దిశ బిల్లు వివరాలు ఇప్పటికే అందజేశాం. మహిళలు, శిశువులకు రక్షణ కల్పించేలా దిశ బిల్లు రూపొందించాం. మహిళలపై నేరాలకు పాల్పడిన వారికి 21 రోజుల్లోనే శిక్షపడేలా బిల్లు

తరువాయి 2లో..

## ప్రతిపక్ష నేతలతో రాహుల్‌గాంధీ భేటీ



దిల్లీ: పార్లమెంట్‌ను కుదిపేస్తున్న పెగాసస్ ఫోన్ హ్యాకింగ్ వ్యవహారంపై చర్చించేందుకు ప్రతిపక్షాలు నేడు సమావేశమయ్యాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వం లోని ఈ భేటీ జరుగుతోంది. కాంగ్రెస్ సీనియర్ నేతలు మల్లికార్జున్ ఖర్గే, జైరాం రమేశ్‌లతో పాటు శివసేన,

తరువాయి 2లో..

### త్వరలో 2.62 లక్షల

## టిడ్కో ఇళ్లు పూర్తి చేస్తాం

### రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ



అమరావతి: టిడ్కో, మెప్మా, బ్యాంక్ సమన్వయకర్తలతో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ బుధవారం టెలికాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలో 2.62 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తి చేస్తామని తెలిపారు. అదే విధంగా, మౌళిక వసతుల కల్పన పనులకు ప్రత్యేకమైన ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. లబ్ధిదారులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, పనుల పురోగతిపై ప్రతివారం సమీక్షను నిర్వహిస్తామని తెలియజేశారు. లబ్ధిదారులకు రుణాల మంజూరు చేసే ప్రక్రియపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

### కరోనా మృతుల ఆశ్రితులకు

# ఈఎస్ఐ పెన్షన్

### రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు



న్యూఢిల్లీ : కరోనాతో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులకు పెన్షన్‌ను అందించేందుకు ఈఎస్ఐసీ ప్రత్యేక పథకాన్ని ప్రారంభించినట్లు కార్మిక, ఉపాధి శాఖ మంత్రి రామేశ్వర్ తెలీ వెల్లడించారు. రాజ్యసభలో వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి రాతపూర్వకంగా జవాబిస్తూ 2020 మార్చి 23 నుంచి ప్రారంభించిన ఈఎస్ఐసీ కోవిడ్-19 రిలీఫ్ స్కీమ్ రెండేళ్ళపాటు అమలులో ఉంటుందని తెలిపారు. ఈఎస్ఐసీ వద్ద ఇన్సూర్ అయిన కార్మికులపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని చెప్పారు. ఈఎస్ఐసీ కోవిడ్ రిలీఫ్ పథకం కింద కోవిడ్‌తో మరణించిన కార్మికుడు లేదా ఉద్యోగిపై ఆధారపడిన అర్హులైన కుటుంబ సభ్యులకు ఆ ఉద్యోగి పొందే వేతనంలో సగటున 90 శాతం మొత్తాన్ని పెన్షన్ కింద పంపిణీ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ పథకం కింద పెన్షన్ పొందడానికి రూపొందించిన అర్హతలను ఆయన వివరించారు. కోవిడ్ సోకినట్లుగా గుర్తించిన రోజు నుంచి మూడు నెలల ముందు సదరుల కార్మికుడు లేదా ఉద్యోగి తప్పని సరిగా ఈఎస్ఐసీ ఆన్‌లైన్ పోర్టల్‌లో తన పేరును నమోదు చేసుకుని ఉండాలి. కోవిడ్ బారిన పడటానికి ముందు కనీసం 70 రోజుల పాటు ఆ ఉద్యోగి తరఫున ఈఎస్ఐసీ చందా చెల్లిస్తూ ఉండాలి. కోవిడ్‌తో మరణించిన వ్యక్తి మహిళ అయివుంటే పెన్షన్ ప్రయోజనం ఆమె భర్తకు లభిస్తుంది. ప్రస్తుతం అమలులో ఉన్న పెన్షన్ నిబంధనల ప్రకారం కార్మికుడు మరణాంతరం అతని భార్య తిరిగి వివాహం చేసుకునే వరకు పెన్షన్‌కు అర్హురాలు అవుతుంది. అయితే ఈఎస్ఐసీ కోవిడ్ రిలీఫ్ పథకం కింద పెన్షన్‌కు అర్హురాలైన మహిళకు ఈ

తరువాయి 2లో..



# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన నగర మేయర్



విశాఖపట్నం : విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఓలిశెట్టిసత్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. బుధవారం ఆమె 3వ జోన్ 19వ వార్డు పరిధిలోని పెద్ద జాలరిపేటలో ఓలిశెట్టి సత్య ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆ సంస్థ ఏర్పాటు చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అన్ని దానాల కంటే రక్త దానం గొప్పదని, కరోనా వైరస్ కారణంగా రక్తదానం చేసే వారు తక్కువగా ఉన్నందున రక్త నిల్వలు తగ్గుతున్నాయని ఇటువంటి కష్ట కాలంలో చారిటబుల్ సంస్థ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిందని, రక్తదానం వలన ఎంతోమంది ప్రాణాలను కాపాడగలమని తెలిపారు. ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ నకు దాదాపు 200 మంది యువత నేడు రక్తదానం చేశారని, మరింత మంది రక్తదానం చేయాలని యువతకు మేయర్ పిలుపునిచ్చారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఓలిశెట్టి సత్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ సంస్థ చైర్మన్ ఓలిశెట్టి గురునాథంకు మేయర్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంనకు మత్స్యశాఖ చైర్మన్ కోలా గురువులు, కార్పొరేటర్ బెహరా భాస్కర్, స్వచ్ఛ భారత్ అంబాసిడర్ రమణ మూర్తి, వైయస్సార్ సిపి నాయకులు అక్కర మాని వెంకటరావు, పేడాడ రమణ కుమారి తదితరులు పాల్గొన్నారు.



## స్టాండింగ్ కమిటీ మెంబర్ గా తిప్పల వంశీరెడ్డి

### - వంశీ రెడ్డిని సత్కరించిన గాజువాక శ్రేణులు



గాజువాక : జీ వీ ఎం సీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా తిప్పల వంశీ రెడ్డి నియమితులవడంపై గాజువాక శ్రేణులు అభినందనలతో పాటు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, 64 వ వార్డు ఇంచార్జ్ ధర్మాల శ్రీనివాసరావులతో పాటు గాజువాక లోని పలు వార్డుల వైకాపా కార్పొరేటర్లు నాయకులు అభిమానులు కార్యకర్తలు బుధవారం కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేటర్ గా ప్రజలకు సేవలు అందిస్తూ, స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా మరింత బాధ్యతలు తీసుకుని ప్రజలకు సేవలు అందించేందుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్య క్రమం లో మార్టుపూడి పరదేశి, రమణా రెడ్డి, గోవింద్, బుజ్జి, వెంకటేష్ వైసిపి నేతలు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పర్యావరణం మానవుడికి సంజీవని వంటిది



గాజువాక: నియోజకవర్గ పరిధిలోని పెదగంట్యాడ పి. హెచ్ గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద మాతృ వందనం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు ములకలపల్లి వంశీ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా 'పచ్చధనం'ప్రగతికి మెట్టు కార్యక్రమం భాగంగా మొక్కలునాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పెదగంట్యాడ న్యూపోర్ట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాములు గంట్యాడ గురుమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రాములు మాట్లాడుతూ, పకృతి పర్యావరణం మానవుడికి సంజీవని వంటిదని,ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ప్రస్తుతం కాలుష్యం నుండి పర్యావరణాన్ని రక్షించుకునే బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు.

అలాగే ఈ మంచి కార్యక్రమం నిర్వహించిన మాతృ వందనం చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధానకార్యదర్శి కసిరెడ్డి సుజాత, ట్రెజరర్ పత్తి రామలక్ష్మి, గంట దొరబాబు, సీకు అనిల్, గొంప అప్పలరాజు, యోగి, సాయి కుమార్, అజయ్, పి హెచ్ సి సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# సచివాలయాలను సందర్శించిన ఎ.డి.హెచ్



విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ హార్టికల్చర్ విభాగపు అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. దామోదర రావు 5వ జోన్ పరిధిలో మాధవధారలోని నాలుగు సచివాలయాలను బుధవారం సందర్శించి సచివాలయ కార్యదర్శుల బయోమెట్రిక్ హాజరు, మూమెంట్ రిజిస్టరు, డైరీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పెట్టుకున్న ఆర్జీలను వెంటవెంటనే పరిష్కరించాలని, ఎటువంటి అలసత్వం వహించరాదని కార్యదర్శులను ఆదేశించారు. సచివాలయాలలో ప్రజలకు అర్థమయ్యే విధంగా సూచిక బోర్డులు, అత్యవసర్ ఫోన్ నెంబర్లు, వివిధ పథకాలు తెలిపే నోటీసు బోర్డులు ఉండాలని ఆదేశించారు. కార్యదర్శుల విధులపై బయటకు వెళ్ళినప్పుడు తప్పని సరిగా మూమెంట్ రిజిష్టర్ లో పని పూర్తి వివరాలు వ్రాయాలని, సెలవు పెట్టవలసి వచ్చినప్పుడు జోనల్ కమిషనర్ కు తెలియపరచాలని ఆదేశించారు.

## వెల్ఫేర్ కార్యదర్శి ఔదార్యం...



కంచరపాలెం : వృద్ధాప్య పెంక్షన్ కు సంబందించి పాడేరు కు చెందిన డి.రత్నం (75) పాడేరు లో పార్టుబుల్ ద్వార వృధాప్య పెంక్షన్ పొందుతున్నారు. అయితే పాడేరు కు చెందిన డి.రత్నం మర్రిపాలెం 298 సచివాలయం లాగెన్ కావటంతో వృధాప్య పెంక్షన్ కు సంబందించి 'ఈకేవైసీ' చెయ్యాల్సి ఉండటంతో పాడేరు వద్ద ఉంటున్న రత్నం చిరునామా సేకరించిన సచివా లయం వెల్ఫేర్ కార్యదర్శి వరలక్ష్మి పాడేరు వద్ద నివాసముంటున్న వృద్ధురాలి ఇంటికి చేరుకుని ఆమెతో 'ఈకేవైసీ' నమోదు చేశారు. 'ఈకేవైసీ' నమోదు కాకపాతే పెంక్షన్ నిలిచి పోతుందని వృద్ధాప్యంలో ఆమెకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దశంతో పాడేరు కు వెళ్ళి వృద్ధురాలికి 'ఈకేవైసీ' నమోదు చేసినట్లు వెల్ఫేర్ కార్యదర్శి వరలక్ష్మి తెలిపారు. ఈ మేరకు వృద్ధురాలి కుటుంబ సభ్యులు ఆమెకు కృత్ణతలు తెలిపారు.

## వ్యాక్సినేషన్ వేగవంతం చేయాలి

ప్లాంట్ ఏర్పాటు చేయించే దిశగా చర్యలు తీసుకోవాలి. తర్వాత మిగిలిన ఆస్పత్రుల్లో ఆక్సిజన్ ప్లాంట్ల ఏర్పాటుపై దృష్టిపెట్టాలి. ప్లాంట్ల ఏర్పాటుకు 30 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. కొత్త మెడికల్ కాలేజీల కోసం పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పూర్తిచేయాలి. వ్యాక్సినేషన్‌లో టీచర్లకు ప్రాధాన్యత ఇవ్వాలి. వీలైనంత త్వరగా టీచర్లకు వ్యాక్సినేషన్‌ను పూర్తిచేయాలి" అని అధికారులను ఆదేశించారు. మే, జూన్, జులై నెలల్లో ప్రైవేట్ ఆస్పత్రులకు 43.38 లక్షల డోసులు ఇస్తే.. కేవలం 5,24,347 డోసులు మాత్రమే వాడారని అధికారులు సీఎంకు తెలిపారు. ఈ వ్యాక్సిన్లను ప్రభుత్వానికి ఇస్తే వ్యాక్సినేషన్‌ను వేగంగా ముందుకు సాగుతుందని, దీనిపై మరోసారి కేంద్రానికి లేఖ రాస్తానని సీఎం వైఎస్ జగన్ అన్నారు.

ఆయన మాట్లాడుతూ... "ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లు అందుబాటులో ఉంచాలి. కోవిడ్ నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం కొనుగోలు చేసిన కాన్సన్‌ట్రేటర్లు, డీ%--%టైప్ సిలెండర్లు, ఆక్సిజన్ జనరేషన్ (పీఎస్ఏ) ప్లాంట్ల నిర్వహణ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ఇందుకోసం ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలి. జిల్లాల వారీగా నిర్వహణ కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించాలి. జిల్లా విస్తీర్ణం, ఆస్పత్రుల సంఖ్యను బట్టి తగిన సిబ్బందిని ఏర్పాటు చేయాలి. అవసరమైన శిక్షణనూ వీరికి అందించాలి. ఏపీఎంఎస్ఐడీసీలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. శిక్షణ అనంతరం వీరిని ఆస్పత్రి మేనేజ్‌మెంట్‌కు అప్పగించాలి" అని సీఎం జగన్ ఆదేశించారు.

అదే విధంగా... "ఐటీఐ, డిప్లమోలో దీనికి సంబంధించిన కోర్సులను ప్రవేశపెట్టాలి. ఆస్పత్రుల నిర్వహణలో కీలకమైన ఆక్సిజన్ ప్లాంట్ల నిర్వహణ, ఎలక్ట్రికల్, ఏసీ రిపేర్, ప్లంబింగ్‌తో పాటు ఇతర అనుబంధ వైద్య విభాగాల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేయాలి. నైపుణ్యం ఉన్న మానవ వనరుల సేవల కారణంగా... ఆస్పత్రుల నిర్వహణ మెరుగ్గా ఉంటుంది. అంతేగాక చాలామందికి ఉద్యోగాలు వస్తాయి" అని సీఎం జగన్ అన్నారు.

ప్రైవేటు ఆస్పత్రుల్లో ఆక్సిజన్ (పీఎస్ఏ) ప్లాంట్ల ఏర్పాటుపైనా సీఎం సమీక్ష ముందుగా 100 పడకల ఆస్పత్రుల్లో ఆక్సిజన్ జనరేషన్ ప్లాంట్ల ఏర్పాటు చేయించే దిశగా చర్యలు తీసుకోవాలన్న సీఎం తర్వాత మిగిలిన ఆస్పత్రుల్లోనూ ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటుపై దృష్టి పెట్టాలని ఆదేశం ప్లాంట్ల ఏర్పాటు ద్వారా వారికి ప్రభుత్వం తరపున 30 శాతం సబ్సిడీ ఇస్తున్నామన్న సీఎం పవర్ ఛార్జీల్లో కూడా ఊరటనిస్తున్నాం.

మొదటి పేజీ తరువాయి

# ఫలించిన వైఎస్సార్‌సీపీ ఎంపీల పోరాటం

రీయింబర్స్‌మెంట్ చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

**ఫలించిన వైఎస్ఆర్‌సీపీ ఎంపీల పోరాటం**

కేంద్ర జలశక్తి మంత్రితో వైఎస్సార్‌సీపీ ఎంపీల సమావేశం విజయవంతమైంది. పోలవరం సవరించిన అంచనాలకు కేంద్ర తజలశక్తి శాఖ ఆమోదం తెలిపింది. ఇందులో భాగంగా రూ.47,725 కోట్ల(సవరించిన అంచనాల అంశంలో భాగంగా)కు కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్రసింగ్ అంగీకరించారు. ఈ క్రమంలో గురువారం ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపనున్నారు. వచ్చేవారం కేంద్ర కేబినెట్ ముందుకు పోలవరం సవరించిన అంచనాల అంశం రానుంది.

## కరోనా మృతుల ఆశ్రితులకు ఈఎస్ఐ పెన్షన్

నిబంధన వర్తించదు. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్‌లో సభ్యులైన కార్మికులు లేదా ఉద్యోగులకు కూడా ఈఎస్ఐసీ కోవిడ్ రిలీఫ్ పథకం వర్తిస్తుందని మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా పెన్షన్‌కు అర్హులైన కుటుంబ సభ్యులలో భర్త లేదా భార్య వారి జీవితాంతం పెన్షన్ పొందే అవకాశం ఉంది. లబ్ధిదారుడు కుమారుడైతే అతనికి 25 ఏళ్ళు నిండే వరకు, కుమార్తె అయితే వారికి వివాహం జరిగే వరకూ పెన్షన్ పొందడానికి అర్హులవుతారని మంత్రి చెప్పారు.

### ఫార్ములా అందరికీ ఒకటే

ఓబీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ రంగ సంస్థల అధికారులకు క్రీమీ లేయర్ నిబంధన ఒకేలా వర్తిస్తుందని సామాజిక న్యాయ సహాయ మంత్రి సుశ్రీ ప్రతిమా భౌమిక్ తెలిపారు. రాజ్యసభలో శ్రీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఈ విషయం చెప్పారు. క్రీమీ లేయర్ ప్రాతిపదికను లెక్కగట్టే విషయంలో ప్రభుత్వరంగ సంస్థలు ప్రదర్శిస్తున్నవివక్షపై విచారణ జరపాలని జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ నిర్ణయించిన విషయం వాస్తవమేనా అన్న ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ అలాంటి విచారణకు సంబంధించిన వివరాలేవీ కమిషన్ తమకు ఇవ్వలేదని చెప్పారు. ఓబీసీ రిజర్వేషన్ల విషయంలో డీఓపీటీ రూపొందించిన క్రీమీ లేయర్ ఫార్ములానే ఇప్పటికీ అనుసరిస్తున్నట్లు తెలిపారు.

**ప్రతిపక్ష నేతలతో రాహుల్‌గాంధీ భేటీ**

సీపీఐ, సీపీఎం, రాష్ట్రీయ జనతాదళ్, ఆమ్ ఆద్మీ పార్టీ, డీఎంకే, ఎన్సీపీ పార్టీలకు చెందిన ప్రధాన నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. పెగాసస్‌తో పాటు సాగు చట్టాలు, కరోనా వంటి అంశాలకు సంబంధించి పార్లమెంట్‌లో భవిష్యత్తు కార్యాచరణపై వీరు చర్చిస్తున్నట్లు తెలు స్తోంది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటికీ నుంచి పెగాసస్ వ్యవహారం కుదిపేస్తోన్న విషయం తెలిసిందే. ఈ అంశంపై విపక్ష నేతలు ఆందోళనలు జరుపుతుండటంతో ఉభయ సభల్లో ఎటువంటి చర్చలు సాగడం లేదు. దీంతో ప్రతిపక్షాల తీరుపై ప్రధాని మోదీ నిన్న ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్‌లో చర్చకు ఆసక్తి చూపకపోగా.. కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరించడం లేదని మోదీ విమర్శించారు.

### విశాఖజిల్లా నూతన కలెక్టరుగా బాధ్యతలు చేపట్టిన డా. ఎ. మల్లిఖార్జున

కలెక్టరు ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి కలెక్టరు జాయింట్ కలెక్టర్ లతో సమావేశమైయి పలు అంశాలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టరు డా. ఎ. మల్లిఖార్జున విలేఖరులతో మాట్లాడుతూ జిల్లా లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా కృషి చేస్తానన్నారు. ఎల్ల వేళలా అందుబాటు లో ఉంటూ అధికారులందరి సమన్వయంతో పట్టణ, గ్రామీణ, గిరిజన ప్రాంతాలన్నింటికి సమ ప్రాధాన్యత నిచ్చి అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు.

### రోజుకు 3 వేల చొప్పున ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లు విడుదల

టికెట్లు కేటాయిస్తోంది. ఈ క్రమంలోనే ఉచిత దర్శనాలు పూర్తిగా నిలిపివేసింది. ప్రస్తుతం కరోనా వ్యాప్తి తగ్గడంతో బుధవారం (జూలై 28) నుంచి రోజుకు 3 వేల చొప్పున ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను టీటీడీ జారీ చేస్తోంది. ఈ నెల 28వ తేదీ నుంచి ఆగస్టు 30 వరకు రోజు మూడు వేలు టికెట్లు పెంచడంతో దాదాపు లక్షా పది వేల టికెట్లు భక్తులకు అందుబాటులోకి వచ్చాయి. అయితే బుధవారం ఉదయం 11 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల కావాల్సిన ఈ టికెట్లు సాంకేతిక కారణాలతో ఆగిపోయాయి. సాఫ్ట్‌వేర్‌లో సమస్య తలెత్తడంతో దర్శన టికెట్లు అందుబాటులోకి రాలేదు. టీటీడీ అధికారులు సమస్యను పరిష్కరించారు. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు.

### ఆశలు రేపుతున్న దీపిక

6-4తో ఓడించింది. నాలుగో సెట్లో స్కోరు 4-4తో సమం కావడంతో ఐదో సెట్ కీలకంగా మారింది. ఒత్తిడికి గురైనప్పటికీ దీపిక 26-25 తేడాతో ప్రత్యర్థిపై పైచేయి సాధించి మరో 2 పాయింట్లు అందుకుంది.

### బ్యాంకులపై మారటోరియం ఉన్నా..డిపాజిట్లకు రూ.5లక్షల బీమా

రోజుల్లో ఖాతాదారులు తమ డిపాజిట్లపై రూ. 5లక్షల వరకు బీమా సౌకర్యం పొందొచ్చని తెలిపారు. భారతీయ రిజర్వు బ్యాంకు యాజమాన్యంలోని డీఐసీజీసీ.. బ్యాంకు డిపాజిటర్లకు ఈ బీమాను అందిస్తుంది. 2020లో ఈ బీమా మొత్తాన్ని రూ.లక్ష నుంచి రూ.5లక్షలకు పెంచారు. అయితే ఇప్పటివరకు ఉన్న నిబంధనల ప్రకారం బ్యాంకు లైసెన్సు రద్దు చేసి, లిక్విడేషన్ చర్యలు ప్రారంభించిన తర్వాతే డీఐసీజీసీ నుంచి బీమా మొత్తాన్ని పొందేందుకు వీలుంటుంది. తాజాగా ఈ డీఐసీజీసీ చట్టాన్ని సవరించడంతో దివాలా అంచున ఉన్న బ్యాంకుల ఖాతాదారులు తమ నిధులను వెనక్కి తీసుకునేందుకు వేచి ఉండాల్సిన అవసరం లేదు. బ్యాంకు నష్టాల్లో ఉండి.. సాధారణ కార్యకలాపాలపై ఆర్‌బీఐ తాత్కాలిక నిషేధం విధించినప్పుడు.. ఖాతాలు స్తంభింపజేసినప్పుడు.. రూ. 5లక్షల వరకు నిధులను బీమా ద్వారా పొందే వీలుంటుంది.

**ఎప్పుడు వర్తిస్తుంది..**

రెండు వేర్వేరు బ్యాంకులలో డిపాజిట్లు ఉన్నప్పుడు.. ఆ రెండు బ్యాంకులూ మూసివేత దిశగా వెళ్తే.. ఒక్కో బ్యాంకులో ఉన్న ఖాతాల మీద రూ.5లక్షల వరకూ.. అంటే రూ.10లక్షలకూ బీమా ఉంటుంది. ఒకే బ్యాంకులో ఒక వ్యక్తి వద్ద ఉన్న అన్ని డిపాజిట్ల మొత్తం రూ.ఐదు లక్షలకు మించి ఉంటే.. అసలు, వడ్డీ మొత్తంతో కలిపి రూ.ఐదు లక్షలు మాత్రమే పొందగలుగుతారు. బ్యాంకు ఖాతాకు అనుబంధంగా ఉన్న పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, పెద్దల పొదుపు పథకం ఖాతాలకు కేంద్ర ప్రభుత్వ హామీ ఉంటుంది. కాబట్టి, వీటిని బీమా మొత్తంలో కలపరు. బ్యాంకులు ఆర్థికంగా విఫలమై.. డిపాజిటర్లకు చెల్లించేందుకు డబ్బు లేనప్పుడు.. ఆ బ్యాంకులో ఉన్న ఖాతాదారులకు ఈ బీమా వర్తిస్తుంది.

### స్మృతి ఇరానీని కలిసిన వైఎస్సార్ సీపీ మహిళా ఎంపీలు

ఉంది. మహిళా సంక్షేమానికి సీఎం జగన్ ఎంతగానో కృషిచేస్తున్నారు. కేంద్రమంత్రి స్మృతి ఇరానీ సానుకూలంగా స్పందించారు. మహిళా అభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వం చేస్తున్న కృషిని స్మృతి ఇరానీ ప్రశంసించారు" అని అన్నారు.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన నామినేటెడ్ పదవుల లో భాగంగా విశాఖపట్నం - కాకినాడ పెట్రోలియం కెమికల్ మరియు పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మీ వెంకట్రావు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్ట కర్ణాల అసోసియేషన్ అధ్యక్షుడు, హైకోర్టు అడ్వకేట్ ఎస్ ఎన్ కె మహంతి, విజయనగరం జిల్లా మాజీ డి ఎం & హెచ్ ఓ డాక్టర్ డబ్బీరు సుధాకర్ పట్నాయక్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ ప్రతినిధి కరణం కృష్ణ.

# రవి విన్సెంట్ కు డాక్టరేట్ ప్రదానం



ఆంధ్ర విశ్వవిద్యాలయం : విశాఖపట్నం ఆంగ్ల విభాగంలో అధ్యాపకులుగా పని చేయుచున్న తూర్పు గోదావరి జిల్లా కపిలశ్వరపురం మండలం, వల్లూరు గ్రామానికి చెందిన ఎన్. రవి విన్సెంట్....

"హిస్టారిసిజం అండ్ రియలిజం ఇన్ ద నోవెల్స్ ఆఫ్ చమన్ నహల్" అనే అంశంపై ఆచార్య టి.నారాయణ ఆంగ్ల విభాగం ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి పర్యవేక్షణ లో పరిశోధన చేసినందుకుగాను, ఆంధ్ర విశ్వవిద్యాలయం పిహెచ్. డి ప్రదానం చేసింది.

# ఆవును, హిందువులను దూషించడంపై నిరసన




ధర్నా చేస్తున్న దృశ్యం

గొలుగొండ : గొలుగొండ మండల కార్యాలయం ముందు భారతీయ జనతా పార్టీ మండల శాఖ రాష్ట్ర నాయకులు గాదె శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వైసిపి ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఆవును, హిందువులను, దూషించిన దానికి నిరసనగా పార్టీ పిలుపు మేరకు ధర్నా చేశారు. ముఖ్యంగా హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా గత రెండు సంవత్సరాల నుంచి వైసిపి పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు మాట్లాడుతున్న తీరుకు నిరసనగా వారిని కఠినంగా శిక్షించాలని ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుమ్మడు గణేష్, ప్రధాన కార్యదర్శి పైల ప్రసాద్, జిల్లా యువ మోర్చా నాయకులు అప్పన్నపాత్రుడు, మండల యువ మోర్చా అధ్యక్షుడు శ్రీపాద నరేష్, మండల ఉపాధ్యక్షులు, నిక్కల రాజబాబు, బోదరపు సత్యనారాయణ, అల్లు చిననాయుడు, అర్.శ్రీను, కృష్ణారావు, నెల్లూరి శివ తదితరులు పాల్గొన్నారు.

# సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా సమావేశం



పరవాడ : అనకాపల్లి మండలం లో సత్యనారాయణపురం కొండపై దుర్గాదేవి దేవాలయంలో మూడు డివిజన్ లు నర్సీపట్నం, అనకాపల్లి, విశాఖపట్నం సిటీ డివిజన్ సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరవాడ మండలం నూతన కన్వీనర్ చిరుకు అప్పారావు (రిటైర్డ్ పోస్టమాస్టర్) ప్రాంతం పెద్దలు ప్రాంతం రాష్ట్ర పెద్దలు జనార్ధన్, మహిళా కార్యకారి పత్తి పాటి ఇంద్రదేవి, జిల్లా కన్వీనర్ శరగడం సత్యనారాయణ చేతులు మీదుగా గౌరవించడం జరిగింది. అలాగే నూతన పరవాడ కన్వీనర్ గా చిరుకు అప్పారావు బాధ్యత ఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో డివిజన్ ధర్మప్రచారక్ లు, డివిజన్ కన్వీనర్ లు, మహిళా కన్వీనర్ లు, సహకన్వీనర్ లు మండలం కన్వీనర్ లు, సహకన్వీనర్ లు అన్ని మండలాలు ధర్మప్రచారక్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ళ పట్టాలు సమస్యలను పరిష్కరించండి

**35వవార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు అభ్యర్ధన**



విశాఖపట్నం : 35వ వార్డు ల్లో ఉన్న ఓల్డ్ బస్సు స్టాండ్ దగ్గర దుర్గామాంబ సమాజంలో బుధవారం సుమారు 122 ఇళ్ళ పట్టాల కోసం నేరుగా 35వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు తో కలిసి అందరూ స్థానిక దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్‌కి ఇళ్ళ పట్టాలు సమస్యలను పరిష్కరించాలని స్థానిక 35 వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు అభ్యర్థన చేశారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల అందరికి అండగా ఉంటామని, ఏ సమస్య ఉన్నా వెంటనే నా దగ్గర కు రావాలని, మీకు ఇబ్బంది లేకుండా చూస్తా నని ఎమ్మెల్యే వాసుపల్లి తెలిపారు.

# టీబీ పై అవగాహనా కార్యక్రమం



విశాఖపట్నం : స్థానిక జీవీఎంసీ 4 వ జోన్ 33వవార్డు వెంకటేశ్వర మెట్ట వద్ద ప్రజలకు సచివాలయం సిబ్బంది, సూపర్ వైజర్ గోపినాథ్, మేరీరత్నం, టి బి వ్యాధి పట్ల అవగాహన కల్గి ఉండాలని ఆకలి మందగించటం, బరువు తగ్గటం ఛాతిలో నొప్పి లాంటి లక్షణాలు కని పించిన వెంటనే వైద్యులు ని సంప్రదించి క్షయ వ్యాధి నిర్మూలన కు కృషిచేయాలని చెప్పారు,

ఈ కార్యక్రమం లో వార్డ్ సెక్రటరీ లు పి వి కిరణ్ కుమార్, యు. రమేష్,ఏ ఆన్ అం స్వయంవరపు లక్ష్మి, త్రివేణి అమృత దీప్తి, షాహిద్, ఆశ వర్కర్ లీలావతి, అనురాధ వాలంటీర్ లు హరి, పుష్ప లత పాల్గొన్నారు.

# మంత్రి అవంతిని కలిసిన

## మాజీ జెడ్పీటీసీ బొద్దపు



పరవాడ : పరవాడ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు పరవాడ మాజీ జడ్పీటీసీ బొద్దపు వెంకట రమణ బుధవారము రాష్ట్ర మంత్రివర్యులు మొత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి) ని తమ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా చుట్టూ ప్రక్కల గ్రామాలు ఫార్మా కంపెనీలు వల్ల పడుతున్న కాలుష్య పరమైన ఇబ్బందులు మరియు పరిసర ప్రాంతాల్లో చదువుకున్న యువతకు ఉపాధి కల్పించాలని, ఇంకా పలు కెలకమైన విషయాలు ఆయన దృష్టి కి తీసుకుని వెళ్లారు.

దీని పై త్వరలో అధికార యంత్రాంగం తో చర్చించి ప్రతి సమస్యకు పరిష్కారం అయ్యేటట్టు చూస్తానని తెలిపారు అని బొద్దపు వెంకట రమణ మంత్రి అవంతి ని కలసిన అనంతరం ఈ విషయాన్ని వెల్లడించారు.

## పీఎం ఆవాస యోజన పథకం కింద నిర్మిస్తున్న

# ఇళ్ల నిర్మాణాల నిధులు పెంచాలని ఎంపీ విజ్ఞప్తి



మాట్లాడుతున్న ఎంపీ మాధవి

కొయ్యూరు : గిరిజన ప్రాంతాల్లో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద నిర్మిస్తున్న ఇళ్లను లక్షా ఎనభై వేల నుంచి మూడు లక్షలకు పెంచాలని పార్లమెంట్‌లో అరకు ఎంపి గొడ్డేటి మాధవి తనదైన శైలిలో తన వాణిని వినిపించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇళ్ల నిర్మాణాల కొరకు కేటాయిస్తున్న నిధులు 1,80,000 రూపాయలు కానీ మా గిరిజన ప్రాంతాల్లో ఇళ్లు నిర్మించుకుంటున్న గిరిజన ప్రజలకు అన్ని ఖర్చులు కలుపుకుంటే, ఒక ఇల్లు నిర్మాణానికి సుమారు మూడు లక్షల రూపాయలు వరకు ఖర్చు అవుతుందన్నారు. దీనిని కేంద్ర ప్రభుత్వం ఎస్టి సబ్ ప్లాన్ కింద తీసుకుని ప్రస్తుతం 1,80,000 నుండి మూడు లక్షల రూపాయలకు పెంచాలని కేంద్ర హౌసింగ్ మినిస్టర్‌ను కోరారు.

# సాంకేతికలో ప్రాంగణ నియామకాలు




మధురవాడ : మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి పీఎంపాలెంలో గల సాంకేతిక పాలిటెక్నిక్ కళాశాల నుందు ఎస్‌పిఆర్ హ్యూమన్ క్యాపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ హైదరాబాద్ వారు ఆన్‌లైన్ పద్ధతి ద్వారా ఇంటర్వ్యూ నిర్వహించారు.

ఈ క్యాంపస్ ఎంపికలలో....

ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్ బ్రాంచుల నుండి సుమారు 50 మంది విద్యార్థులు ఎంపికైనట్లు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ ఏ. రామ కృష్ణ తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఆళ్వార్ దాస్ గ్రూప్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుంకరి. రాహుల్ ఆళ్వార్ దాస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్య క్రమానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ మధు బాట్, అడ్మిషన్ ఆఫీసర్ ఎ.నాగేశ్వర రావు, ప్లేసెమెంట్ ఆఫీసర్ కే.టి. కృష్ణ కుమార్, విభాగాధిపతులు పాల్గొని ఎంపికైనా వారికి ఆఫర్ లెటర్లు అందజేశారు.

# సింహాద్రి నాధుని కి లక్ష విరాళం



సింహాచలం : విశాఖపట్నం మధురవాడకు చెందిన విశ్వనాధ శివ శంకర్ శ్రీనివాస్ సుబ్బలక్ష్మి దంపతులు శ్రీ వరాహ లక్ష్మి నృసింహస్వామివారి నిత్యాన్నదాన పథకానికి లక్షా నూట పదహారు రూపాయలు (1,00,116) విరాళం అందించారు. ఫిబ్రవరి 22న తమ పెళ్లి రోజు సందర్భంగా స్వామివారి సన్నిధిలో అన్నదానం చేయాలని కోరారు.

ఈ మేరకు పీఆర్వో ఆఫీసులోని డొనేషన్ల చెక్కును అందించారు. ప్రొటోకాల్ ప్రకారం అధికారులు. దాతలకు దర్శన భాగ్యంతోపాటు ఆశీర్వ చనం, ప్రసాదం అందించారు.

# ఎంపిడిఒ కార్యాలయ ఏఒగా

## బాలమురళీకృష్ణ



కొయ్యూరు : కొయ్యూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏఒగా డి.బాల మురళీ కృష్ణ బుధవారం బాధ్య తలు తీసుకున్నారు. పెందుర్తిలో సబ్ డివిజన్‌లో పని చేసి పదోన్నతిపై కొయ్యూరు వచ్చారు.

## స్టీల్‌ప్లాంట్ అమ్మకంపై

# కేంద్ర ప్రభుత్వ వైఖరికి ఖండన



కార్యదర్శి డా.బి.గంగారావు

విశాఖపట్నం : రాష్ట్ర హైకోర్డు లో బుధవారం కేంద్ర ప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌లో ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ ఆపే ప్రసక్తే లేదని పేర్కొనడాన్ని సిపిఐ(ఎం) గ్రేటర్ విశాఖ నగర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ అఫిడవిట్‌లో పేర్కొన్న విషయాలు దేశ ప్రజలకు, కార్మికులకు తీవ్ర హానిచేసేవి. దేశ సంపదను బడాకార్పొరేట్ సంస్థలకు దోచిపెట్టడమేనని సిపిఐ(ఎం) భావి స్తున్నది. పై పెచ్చు స్టీల్‌ప్లాంట్ ఉద్యోగులను తొలగించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉందని, రాజ్యాంగ భద్రత కూడా లేదని అఫిడవిట్‌లో పేర్కొనడం చూస్తే కేంద్ర బిజెపి సర్కార్ బరితెగించి వ్యవహరిస్తున్నట్లు ఉంది. పిటీషన్ దారుడు పై కూడా ఉద్దేశ్యపూర్వక విమర్శలకు నరేంద్రమోడీ ప్రభుత్వం పాల్పడటం దుర్మార్గం. తక్షణం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, సొంత ముడి ఇనుప గనులు కేటాయించాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నది. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి కేంద్రప్రభుత్వం సమర్పించిన అఫిడవిట్‌ను వ్యతిరేకిస్తూ కేంద్రానికి లెటర్ రాయాలని సిపిఐ(ఎం) కోరుచున్నది.

## వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్‌గా కోన రామారావు

- ఎమ్మెల్యే అధీప్ చేతులు మీదుగా పునర్నియామక పత్రము అందజేత



పరవాడ : పెందుర్తి శాసనసభ్యులు అన్నం రెడ్డి అదీప్ రాజు చేతుల మీదుగా పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ గా పునర్నియామక పత్రమునుఅందుకున్నారు. కోన రామారావు పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ గా నియమించినందుకు గాను ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజు కి మరియు సీఈసీ సభ్యులు పైలా శ్రీనివాస్ కి ,పరవాడ జడ్పిటిసి అభ్యర్థి పిఎస్ రాజు కిజిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కా రాము నాయుడు కి అలాగే మండల నాయకుల కు పరవాడ మండల వ్యవసాయ సలహా కమిటీ సభ్యులకు రావాడ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మండల మండల రైతు లకు ధన్యవాదములు తెలియజేసుకున్నారు.

# బోటు బోల్తా ఒకరు మృతి



భీమునిపట్నం : జివియంసి భీమిలి జోన్ మూడవ వార్డ్ భీమిలి ఎగువ పేటకు చెందిన పీరుపిల్లి రమేష్ తాలూకా ఫైబర్ తెప్పలో ఆరుగురు మత్స్యకారులు సముద్రం లోనికి వేటకి వెళ్ళారు. వేట ముగించుకుని తిరిగి వస్తుండగా మధ్యాహ్నం 2 గంటల సమయంలో భీమిలి తీర ప్రాంతంలో కెరటాలు ఉధృతంగా ఉండటం వలన ప్రమాద వశాత్తు కెరటాలలో చిక్కుకొని ఫైబర్ తెప్ప తిరగబడి మునిగి పోవడం తో మత్స్యకారులు పీరుపిల్లి రమేష్, బర్రి రామారావు, గరికిన ఎల్లయ్య, వాసుపల్లి కొండబాబు, పీరుపిల్లి నాగరాజు, వాడుమొదల సత్య రావు, పీరుపిల్లి నర్సింగ్ రావు ఆరుగురు కూడా సముద్రంలోకి కొట్టుకుపోయారు. ఈ ఆరుగురిలో పీరుపిల్లి నర్సింగ రావు 36 సం॥లు ఈదుకుంటూ ఒడ్డుకు వస్తుండగా కెరటాల తాకిడికి సముద్రంలో మునిగిపోయి మృతి చెందాడు.మిగిలిన ఐదుగురు కూడా సురక్షితంగా స్థానిక మత్స్యకారులు సహాయంతో తీరానికి చేరుకున్నారు. మునిగి పోయిన పీరుపిల్లి నర్సింగ రావుని స్థానిక మత్స్యకారులు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా అప్పటికే చనిపోయినట్లు వైద్యాధికారులు తెలిపారు. భీమిలి సిఐ జీ.వి.రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఉరి వేసుకొని ఒకరు మృతి



భీమునిపట్నం : జివియంసి భీమిలి జోన్ తోటవీదిలో వున్నా బర్రి అప్పన్న, వయసు 38 సంవత్సరాలు, అనారోగ్యం తో బాధపడుతూ ఊరివేసుకొని చని పోయాడు. ఇతనికి ఇద్దరు అడపిల్లలు, భార్య వున్నారు, భీమిలి పోలీస్ లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వార్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**- నగర మేయర్ కు వినతి పత్రం సమర్పించిన బీజేపీ కార్పొరేటర్ కవిత అప్పారావు**




విశాఖ సిటీ : గ్రేటర్ విశాఖ 48 వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ని బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలుసుకొని వార్డు లోని పలు సమస్యలపై చర్చించారు. ఇందులో భాగంగా వార్డులో జరగాల్సిన అభివృద్ధి పనుల కొరకు లిఖిత పూర్వకంగా వినతి పత్రాన్ని సమర్పించారు. వార్డు పరిధిలో గల ఇందిరానగర్-2,3,4,5 మరియు బాపూజీ నగర్, మహాత్మాగాంధీ నగర్, శ్రీనివాస్ నగర్, జవహర్లాల్ నగర్ గ్రామములలో సామాజిక భవనం నిర్మాణము నిమిత్తము నిధులు మంజూరు చేయాలని, అలాగే నూతన విద్యుత్ స్తంభాలు -50 మరియు శానిటరీ సిబ్బందిని పెంచవలసిందిగా తెలియచేయడం జరిగిందని కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు ఓ ప్రకటనలో తెలియజేశారు.

# జర్నలిస్టులకు త్వరలోనే అక్రిడేషన్లు

*- నూతన కలెక్టర్‌కు గంట్ల ఘన సత్కారం*



విశాఖపట్నం : జిల్లా నూతన కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎ.మల్లిఖార్జున ను బుధవారం అప్పన్న ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు సింహాద్రినాథుడి జాపికను అందజేసి, ఘనంగా సత్కరించారు. ఇదే సమయంలో జిల్లాలో జర్నలిస్టులకు ఇప్పటివరకూ అక్రిడేషన్లు మంజూరు కాలేదని కలెక్టర్ దృష్టికి శ్రీనుబాబు తీసుకువెళ్లారు.అదనంగా కొన్ని యూనిట్లు అక్రిడేషన్ల మంజూరు చేయాలని కోరారు. ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు.తాను ఈ విషయంపై దృష్టిసారించి త్వరలోనే అక్రిడేషన్లు జారీ చేస్తామని చెప్పారు. దీంతో కలెక్టర్‌కు శ్రీనుబాబు కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళలపై అనుచిత వ్యాఖ్యలు తగదు

- సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులపై పిర్యాదు
- డిఎస్పీ కార్యాలయంలో పిర్యాదు చేసిన మహిళలు



పలాస / కాశీబుగ్గ : సమాజంలో మహిళలు పాత్ర ఎంతటిదో అందరికి తెలుసు.మగవారి తోపాటు మహిళలు అన్నిరంగాల్లో సమానంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యం. మహిళలకు పెద్ద పీట వేస్తున్న ప్రభుత్వంలో మహిళలపై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పలాస నియోజకవర్గం మహిళలు కాశీబుగ్గ డిఎస్పీ కార్యాలయంలో పిర్యాదు చేశారు. బుధవారం పలాస నియోజకవర్గంలోని మందస, , పలాస మండలాలో ఉన్న మహిళా సర్పంచ్ లు, ఎంపిటిసి అభ్యర్థినిలు, జెడ్.పి.టి.సి అభ్యర్థినిలు చేరి సామాజిక మాధ్యమాల వేదికగా సాక్షాత్తూ రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు సతీమణి సీదిరి శ్రీదేవి పై అనుచిత వ్యాఖ్యలు చేసి పోస్టింగులు చేశారని తెలిపారు. ఫేస్ బుక్ వేదికగా అసభ్యకరంగా ఒక మహిళపై పోస్టింగులు చేయడం నేరం. ఆమె మనోభావాలను కించపరిచే విదంగా పోస్టింగులు చేపడం తప్పుగా పరిగనిస్తున్నామని అన్నారు. రాజకీయాల్లో, సామాజిక సేవల్లో, ప్రభుత్వ అధికారుల్లో మహిళలు చురుకైన పాత్ర పోషిస్తూ తనదైన శైలిలో మహిళలు ముందుకు పోతున్నారని అన్నారు. ఆడది అబల కాదు సబల అంటూ ఎంతో మంది అంటారని. మహిళలకు అన్నింటిలో సమాన హక్కు కల్పించాలని అంటారు. కానీ జగనన్న ప్రభుత్వం మహిళలకు అన్నింటిలో కూడా అత్యధిక రిజర్వేషన్లు కల్పించిందని తెలిపారు. మహిళలు చైతన్యంగా రాజకీయాల్లో పాల్గొనడం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ,నాయకులకు గిట్టడం లేదని అన్నారు. ప్రస్తుతం పలాస నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ గా ఒక మహిళ రాజకీయాల్లో ఉండి కూడా సాటి మహిళపై అనుచితమైన వ్యాఖ్యలు తమ పార్టీ కార్యకర్తలతో చేయించడం ఎంతవరకు న్యాయమో చెప్పాలని కోరారు. పలాస నియోజకవర్గం గత పాలకుల చేతిలో నిర్లక్ష్యానికి గురయ్యిందని. ప్రస్తుతం రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పలాస నియోజకవర్గాన్ని సమూలంగా అభివృద్ధి పథంలో తీసుకుపోతున్న విషయం తెలుగుదేశం నాయకులకు నచ్చడం లేదు. ఒక వ్యక్తి విజయం వెనుక ఒక మహిళ ఉంటుంది అనేది అనాధిగా వస్తున్న మాట ప్రస్తుతం మంత్రి సతీమణి శ్రీదేవి నియోజకవర్గంలో పలు సామాజిక కార్యక్రమాలలో పాల్గొని ఎంతో మందికి ఆదుకుంటున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆమెపై అసభ్యకర పోస్టులు సరైనవి కాదని అన్నారు. ఒక ప్రముఖ మహిళకు రక్షణ లేనప్పుడు సామాన్యమైన మహిళకు రక్షణ ఎక్కడిదని పోలీసులకు ప్రశ్నించారు. సోషల్ మీడియాలో వస్తున్న అసభ్యకర పోస్టులపై సమగ్ర దర్యాప్తు చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజకవర్గం మహిళలు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## విజయభాను సంపాదకీయం

### మనోనిగ్రహమే మహా సాధనం !

'ఎవరో వస్తారని, ఏదో చేస్తారని, ఎవరూ వృథాగా కాలం వెళ్లబుచ్చకూడదన్నది' మన పూర్వీకుల సందేశం. నిరంతరాయంగా, ధర్మబద్ధంగా మన కర్తవ్యాలను నిర్వహిస్తూనే 'ఆత్మోద్ధరణ' దిశగా ప్రయాణించాలి. మళ్లీ మళ్లీ పుడుతూ చనిపోయే ('పునరపి జననం, పునరపి మరణం') కర్మబంధాలలో చిక్కుకొని అలమటించే పరిస్థితిని తెచ్చుకోకూడదు. ఈ మేరకు, 'విముక్తి (మోక్షం) కలిగించే తరుణోపాయాన్ని గీతాచార్యుడే మనకు సూచించాడు.

ఉద్ధరేదాత్మ నాత్మానం నాత్మానమవ సాదయేత్
ఆత్మైవ హ్యాత్మనోబంధుః ఆత్మైవ రిపురాత్మనః?
భగవద్గీత (6-5)

సంసార సాగరం నుంచి మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి. లోకంలో మనకు మనమే మిత్రులం, మనకు మనమే శత్రువులం. బయటి శత్రువులను సామదాన భేదదండోపాయాలతో జయించవచ్చు. కానీ, శరీరం లోపలి అంతశ్శత్రువులను జయించడం చాలా కష్టం. ముఖ్యంగా మనసును జయిస్తే అదే మంచి మిత్రుడౌతుంది. జయించలేకపోతే అదే మన పాలిట శత్రువువలె మారి, మనల్ని కుంగదీస్తుంది. మానవులకు అతిపెద్ద శత్రువులైన 'కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యం' (అరిషడ్వర్గాలు) అనేవి మనలోనే ఉంటాయి. ఈ అంతర్గత శత్రువులు బాహ్యామైన వాటికన్నా ఎంతో హానికరమైనవి, నిర్దాక్షిణ్యమైనవి.

ఆత్మకు ఆత్మయే బంధువు, ఆత్మకు ఆత్మయే శత్రువు. ఎవరికి దాహమేస్తే వారే నీళ్లు తాగినట్లుగా ఎవరి సాధన వాళ్లే చేసుకోవాలి. ఎవరి జ్ఞానాన్ని వాళ్లే సంపాదించుకోవాలి. సద్గురువులను ఆశ్రయించి ధ్యానసాధన చేయాలి. గురు ముఖతఃగానీ, సద్గ్రంథాధ్యయనం వల్లగానీ ఆత్మజ్ఞానాన్ని పొందినవారే ఆత్మోద్ధరణ చేసుకోగలుగుతారు. ఏ విత్తనం నాటితే అదే మొక్క మొలిచినట్లు మనం ఏ విధమైన కర్మలు చేస్తుంటామో అదేవిధమైన ఫలితాలను పొందుతాం. గురువు, శాస్త్రం, దైవం కూడా చివరికి మన ఆత్మోద్ధరణకు దారి చూపేంతవరకే పరిమితం. మన కాళ్లతో మనమే నడిచినట్లు, మన కండ్లతో మనమే చూస్తున్నట్లు, మన ఆకలిని మనమే తీర్చుకుంటున్నట్లు మనల్ని మనమే ఉద్ధరింపజేసుకోవాలి.

మనసు చంచలమైంది. ఒకవంక మంచిపనుల వైపు, మరొక వంక చెడు ఆకర్షణలవైపు అది లాగుతూ ఉంటుంది. ఇంద్రియ నిగ్రహాన్ని ప్రయత్న పూర్వకంగా సాధించిన మనిషి మహోన్నతుడవుతాడు. ఇంద్రియ వ్యామోహంలో చిక్కుకున్నవాడు పతితుడవుతాడు. దశకంఠుడైన రావణుడు పది రకాలుగా ఆలోచించేవాడట. అతని నాలుగు తలలు మంచివైపు ఉంటే, ఆరు తలలు చెడువైపు లాగేవట. ఇంద్రియ చాపల్యమే మనిషి పతనానికి హేతువవుతుందన్నది నిజం. కాంచనాన్నీ (బంగారం), గాజు ముక్కనీ సమానంగా చూడగలిగిన శ్రీ రామకృష్ణ పరమహంస లాంటి మహానుభావులు లోకంలో చాలా అరుదుగా ఉంటారు. వివేకం, వైరాగ్యం కలిగినవారే మనసును జయించగలుగుతారు. అలా, మనోనిగ్రహం కలిగినవానికే మనసు మిత్రునిలాగా మారిపోతుంది. తన ఆప్తమిత్రుడు, బాల్య స్నేహితుడైన శ్రీ కృష్ణుని ఏదో అడగాలనే కోరికతో కుచేలుడు వెళ్లినా, స్వామి దివ్యత్వాన్ని కండ్లారా చూశాక, ఏమీ కోరకుండానే వచ్చేస్తాడు. అడగకుండానే ఐష్టైశ్వర్యాలనూ ప్రసాదిస్తాడు శ్రీకృష్ణ పరంధాముడు. అనన్య స్నేహభక్తి కుచేలునిదైతే, ఆశ్రిత వత్సలత పరమాత్మ తత్త్వం.

మనిషి ఎల్లవేళలా ధర్మబద్ధమైన, సకల ప్రాణి హితమైన కర్మలనే ఆచరించాలి. మనం చేస్తున్న పనులెలాంటివో ఎప్పటికప్పుడు సరిచూసుకుంటూ ఉండాలి. సాధనతో జ్ఞానాన్ని సమీకరించుకోవాలి. సృష్టిలోని ప్రతి ప్రాణినీ పరమాత్మ స్వరూపంగా చూస్తూ, ప్రేమభావంతో మెలగాలి. అమూల్యమైన కాలాన్ని వృథా చేయకుండా నిరంతరం సత్కర్మాచరణలతో మనసును అదుపులో ఉంచుకోవాలి. నకారాత్మక మనోభావాల (నెగెటివ్ థాట్స్) ప్రభావం వల్లనే ఒత్తిడి, కోపం, విపరీత ధోరణులు, దీర్ఘకాలిక అనారోగ్యం వంటివి కలుగుతాయని మనస్తత్వ శాస్త్రవేత్తలూ అంటారు.



**మంగళవారం జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో స్టాండింగ్ కమిటీ మెంబెర్ గా విజయం సాధించిన అనంతరం బుధవారం గ్రేటర్ విశాఖ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ డా సృజన ని మర్యాదపూర్వకంగా కలుసుకుని కృతజ్ఞతలు తెలియజేస్తున్న 50 వ వార్డ్ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ వావిలపల్లి ప్రసాద్**

# ప్రకృతి పరిరక్షణపై గీతం ఎన్ఎస్ఎస్ చైతన్య ర్యాలీ




సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్ జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యునిట్ 19 ఆధ్వర్యంలో బుధవారం తేది: 28-07-2021న "ప్రకృతి పరిరక్షణ దినం" ర్యాలీని గీతం ఎన్.ఎస్.ఎస్. కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రకృతి పరిరక్షణకు పరిశ్రమలతో పాటు ప్రజలు ముందుకు రావాలని విద్యుత్ వాహనాలు, గ్యాస్ ఆధారిత వాహనాలతోపాటు, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటడం అవసరమన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని, భూగర్భ జలాల పరిరక్షణకు వర్షపునీటిని సంరక్షించుకోవాలన్నారు. ప్రకృతి పరిరక్షణ సమాజంలోని ప్రతి ఒక్కరి భాద్యత అని తెలియజేస్తూ ఆకట్టుకునే నినాదాలతో ఎన్.ఎస్.ఎస్.వలంటీర్లు చైతన్యపరిచారు. ప్రకృతి పరిరక్షణ ర్యాలీని గీతం ప్రాంగణంలోను, రుషికొండ ప్రాంతాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ విద్యార్థినిలు 100 మందికి పైగా పాల్గొన్నారు. నర్సింగ్ కళాశాల ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.ప్రసన్నవాణి, ఫ్యాకల్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

మాసం : ఆషాడ; తిథి : షష్ఠీ రా.తె.5.17; ఉత్తరాభాద్ర మ.2.38; వ.తె.3.25ల 5.07.

**గురువారం 29-07-2021**

**మేషం** : సామాజిక కార్య క్రమాల పట్ల ఆసక్తితో వ్యవహరిస్తారు. కళ, క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. క్రీడలు, పోటీల్లో రాణిస్తారు. ప్రముఖులతో పరిచయాలు పెంచుకుంటారు. రాజకీయ వ్యక్తులకు చికాకులు తప్పవు. **వృషభం** : నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. స్పెక్యులేషన్ కలిసివచ్చును. మీ లక్ష్యసాధనకు ప్రముఖులు, ప్రభుత్వ అధికారుల సహకారం అందుతుంది. ఆత్మీయులతో ఉల్లాసంగా గడుపుతారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. అవివా హితులకు అనుకూలం. కొత్త పరిచ యాలు ఏర్పడతాయి. **మిథునం** : ఇతరులపై ఆధార పడక స్వశక్తితోనే మీ పనులు పూర్తి చేసుకోవడం శ్రేయస్కరం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. వాహనం నడుపుతున్నపుడు ఏకాగ్రత వహించండి. ఆత్మీయులకు ఒక ముఖ్య సమాచారం అందించడం వల్ల మీ గౌరవ ప్రతిష్టలు ఇనుమడిస్తాయి. **కర్కాటకం** : వైద్య రంగంలో వారికి శ్రేయస్కరం. తలపెట్టిన పనులలో విఘ్నాలు, చీటికి మాటికి అసహనం ఎదుర్కొంటారు. విద్యార్థులలో నూతనోత్సాహం చోటు చేసు కుంటుంది. వాహన యోగం పొందు తారు. **సింహం** : ఖర్చులు అధికంగా ఉంటాయి. వృత్తి, వ్యాపారాలకు సంబం ధించిన ఒక నిర్ణయం తీసుకుంటారు. ఆడిటర్లకు విశ్రాంతి లభించును. రాబడికి మించిన ఖర్చులు పెరగడంతో ఒకింత ఆందోళనకు గురవు తారు. స్త్రీలకు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. **కన్య** : కుటుంబీకుస మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. మార్కెటింగ్ రంగాల్లో వారికి అనుకూలత. నిరుద్యోగులతు ఆశాజనకం. దైవ, శుభకార్యాల్లో చురుకుగా వ్యవహ రిస్తారు. స్త్రీలు కళాత్మక రంగాల పట్ల ఆసక్తి పెంచుకుంటారు. వ్యాపారాభివృద్ధికి నూతన ప్రణాళికలు, పథకాలు అమలు చేస్తారు. **తుల** : ప్రేమికుల మధ్య అభిప్రాయభేదాలు తలెత్తవచ్చు. వాహన చోదకులు వాహనం నడుపునపుడు మెల కువ వహించండి. ఆత్మీయులతో విందులు, పలు కార్యక్రమాలలో పాల్గొంటారు. వస్త్ర, బంగాలు, వెండి, లోహ, రత్న వ్యాపారస్తులకు పురోభివృద్ధి. ప్రముఖుల కల యిక ప్రయోజనకరంగా ఉంటుంది. **వృశ్చికం** : స్త్రీలకు అపరిచిత వ్యక్తుల విషయంలో మెలకువ అవసకం. చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు. ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. భాగ స్వామి ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం. వస్త్రాలు, వస్తువులు అమర్చు కుంటారు. **ధనుస్సు** : టెక్నికల్, ఎలక్ట్రానికల్ రంగా లలో బాగా అభివృద్ధి చెందు తారు. ఆత్మీయుల కోసం ధనం విరివిగా వ్యయం చేస్తారు. సన్నిహితుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. స్త్రీలకు విలువైన వస్తువులు, ఆభరణాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లు సంతృప్తి, పురోభివృద్ధి. **మకరం** : మీ ముఖ్యుల కోసం ధనం బాగా వెచ్చించవలసి వస్తుంది. నూతన దంపతులకు ఎడబాటు తప్పదు. ఉద్యోగస్తులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. మీ సంతానం మొండి వైఖరి మిమ్ములను చికాకు పరు స్తుంది. దూరపు బంధువుల ఆరోగ్య విషయంలో ఆందోళన చెందుతారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాలలో అపరిచిత వ్యక్తులపట్ల మెళుకువ అవసరం.నిర్మాణ పనులలో జాప్యం, అధిక వ్యయం వల్ల ఆందోళనకు గురవుతారు. రావలసిన ధనం వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవ తారు. **కుంభం** : నిరు ద్యోగులకు సదవకాశాలు లభిస్తాయి. మీ యత్నాలకు సన్నిహితులు అన్నివిధాలా సహకారం అందిస్తారు. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్ల తీరు ఆందోళన కలిగిస్తుంది. **మీనం** : మీ సంతానం ఉన్నత విద్యావకాశాల గురించి ఆందోళన చెందుతారు. గృహంలో శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. స్త్రీలు విలువైన వస్త్రాలు, ఆభరణాలు అమర్చుకుంటారు. బంధు మిత్రుల కల యికతో నూతన ఉత్సాహం కానవస్తుంది. గృహంలో మార్పులు, మరమ్మత్తులు చేపడతారు.



**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన నామినేటెడ్ పదవుల లో భాగంగా విశాఖపట్నం - కాకినాడ పెట్రోలియం కెమికల్ మరియు పెట్రో కెమికల్ ఇన్వెస్ట్మెంట్ రీజియన్ ఛైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మీ వెంకట్రావు నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి నంబాల రాజేష్ కుమార్**

## జిఎంఆర్ రక్షా ఆధ్వర్యంలో

# సెక్యూరిటీ ఉద్యోగాలకు జాబ్ మేళా



మాట్లాడుతున్న ఏఎస్పీ మణికంఠ



హాజరైన యువకులు

కొయ్యూరు : కొయ్యూరు మండల కేంద్రంలో బుధవారం జిఎంఆర్ సెక్యూరిటీ జాబ్ మేళా నిర్వహించారు. సుమారుగా 300 మంది యువతీ యువకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సీపట్నం ఏఎస్పీ మణికంఠ హాజరయ్యారు. ముందుగా జిఎంఆర్ రక్ష సెక్యూరిటీ అధికారి హనుమంతరావు మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల క్రితం నర్సీపట్నంలో జాబ్ మేళ నిర్వహించమని, ఏజెన్సీ ప్రాంతం నుండి గిరిజన యువతీ యువకులు దూర ప్రాంతం కావడంతో, హాజరు కాలేక పోయారని, కొయ్యూరు మండల కేంద్రంలో రక్ష సెక్యూరిటీ వారితో ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. గిరిజన యువతీ యువకులు ఎంతో దోహద పడతాయని అన్నారు. అర్హతలు 21 సంవత్సరం నుండి 35 ఏళ్ల మధ్యలో ఉండాలని, ఎత్తు 163 సెంటీమీటర్లు ఉండాలని, అర్హులైన అభ్యర్థులకు పది వేల రూపాయల జీతం తో పాటు పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించబడుతుందన్నారు. అనంతరం ఏఎస్ పి మణికంఠ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన యువకులు జిఎంఆర్ రక్షా సెక్యూరిటీ సంస్థలు పనిచేసి అంచెలంచెలుగా ఎదగాలని ఆయన పిలుపునిచ్చారు రు. సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగాలకు ఈ సెక్యూరిటీ ఉద్యోగాలు అర్హతలు అవుతాయన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని గిరిజన యువతీ యువకులు ఉపయోగించుకోవాలన్నారు.

ఒకరికి ఉద్యోగం వస్తే ఆ కుటుంబం ఆధారపడుతుందని, అలాగే 200 మంది విద్యార్థులు అర్హత సాధిస్తే 200 కుటుంబాలు సంతోష పడతాయని ఆయన కోరార. అనంతరం ఏటి కొప్పాకకు చెందిన డైరీ ఫామ్ వర్మ మాట్లాడుతూ డైరీ ఫాంలో పనిచేయుటకు పదిమంది యువకులు కావాలన్నారు. వారికి 11 వేల రూపాయలతో జీతంతో పాటు భోజన వసతి కల్పిస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో కొయ్యూరు ఎస్సై దాసరి నాగేంద్ర, మంప ఎస్సై లోకేష్‌కుమార్, కేడీపేట ఎస్సై సూర్యనారాయణతో పాటు కొయ్యూరు, కేడీపేట పోలీసులు పాల్గొన్నారు.

## జెట్టి నిమిత్తం ముత్యాలమ్మపాలెం సముద్రతీరాన్ని సందర్శించిన

# ఐఐటి బృందం



పరవాడ : పరవాడ మండలం ముత్యాలమ్మ పాలెం పంచాయతీ లో జెట్టి నిర్మించాలని అ ప్రదేశాన్ని బుధవారము ఐఐటి బృందం మద్రాస్ చెన్నై నుండి పరిశీలిం చడానికి వచ్చారు. వాళ్ళు తో పాటు జిల్లా అధికారులు మరియు రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఉపాధ్య క్షులు చింతకాయల ముత్యాలు పాల్గొన్నారు. జెట్టి గనుక మంజూరైతే ముత్యాలమ్మపాలెం గ్రామానికి మంచిరోజులు వచ్చినట్లె అన్నారు. మత్స్య కారులు అందరూ కూడా సంవత్సరం 360 రోజులు చేపలవేట చేసుకోవడానికి అను కూలంగా వుంటాది.

ప్రస్తుతం సముద్రం అను కూలంగా లేని రోజుల్లో విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ వలసలు వెళ్ళి అక్కడ వేట చేసి కుంటున్నారు. వలసలు బెడద తగ్గుతాది. నిజాం గా జెట్టి మత్స్య కారులకు చిరకాల కొరిక. అది ఎప్పుడూ బట్టో జెట్టి వస్తే జీవితాలు బాగుపడతాయి అని పలువురు ఆశీస్తున్నారు. ఈ కార్యక్రమం లో శ్యామ్ విలమ్ ఎన్టీసి పిడబ్లూసి ఐఐటి బృందం చెన్నై మద్రాస్, ఎఫ్‌డిఒ ముసలి నాయుడు కృష్ణ పీషర్స్ అసిస్టెంట్, రాష్ట్ర పంచాయితీరాజ్ ఛాంబర్ ఉపాధ్యక్షులు చింతకాయల ముత్యాలు, ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింత కాయల సుజాత, మాజీ ఎంపీటీసీ చింతకాయల అమ్మోరు, ఉపసర్పంచ్ సూరాడ పెంటయ్య వైసిపి నాయకులు మైలపల్లి అప్పన్న, కొవిరి ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయం నిర్మాణానికి

# పైలా యువసేన విరాళం



దేవరాపల్లి : మండలంలోని చినగంగవరం గ్రామంలో రామాలయ నిర్మాణానికి మండల పైలా యువసేన తరుపున లక్షా పదివేలు రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఈ మేరకు మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు చేతులు మీద మొదటి విడతగా 50 వేల రూపాయలను గ్రామ పెద్దలకు అందజేశారు. ఆధ్యాత్మిక, సాంస్కృతిక, క్రీడా వికాసానికి సేవలు అందించడంలో పైలా యువసేన ప్రతినిధులు ముందు వుండడం సంతోషకరంగా వున్నదని పైలా ప్రసాదరావు అన్నారు. ఈ కార్యక్రమంలో పైలా యువసేన దేవరాపల్లి మండలం అధ్య క్షుడు గట్రెడ్డి కొండలరావు,గరిసింగి ఎంపీ టీసీ అభ్యర్థి గంధం రామ శంకరరావు, లక్కరాజు వెంకటరమణ కోలా అప్పారావు,గంధం వెంకట రావు, చిన్ని వరహాల రావు, పొట్నూరు శ్రీను, మజ్జి మహేష్, లోకిరెడ్డి స్వామినాయుడు, అద్దిపల్లి అప్పలనాయుడు, లెక్కల సత్తిబాబు, సింగంపల్లి ప్రసాద్ తది తరులు పాల్గొన్నారు.

## 38వవార్డులో నిరుపేద వైస్సార్సీపీ నాయకులకు

# నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : 38వార్డ్ పరిధిలో భజన కోవెల, బుక్కావీధి వద్ద 250 మంది నిరుపేద వైస్సార్సీపీ కుటుంబాలకు అక్షయపాత్ర సంస్థ ద్వారా దాసు సహకారంతో 38వార్డ్ వైస్సార్సీపీ వార్డ్ ప్రెసిడెంట్ సంకాబక్తుల సన్యాసి రావు ఆధ్వర్యంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంస్థ జోనల్ మేనేజర్ రాం మోహన్ మాట్లాడుతూ విశాఖ పట్నం లో కరోనా భారిన పడిన పేషేంట్స్ కు సుమారుగా 7000మందికి భోజనాలు మరియు సుమారుగా 18,000 మందికి పైగా కిరాణా సామాన్లు కిట్ వంటి సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ నిరుపేదవాడి గుండెచప్పుడు తెలిసిన మహోన్నతమైన వ్యక్తి దేశంలో ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ని, కరోనా ట్రీట్మెంట్ ఆరోగ్యశ్రీ చేర్పించిన ఘనత పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాలకు ఆషాకిరణం, ఆశాజ్యోతి, అపద్బాంధవుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైస్ జగన్ మోహన్ రెడ్డి కే చెందుతుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 38వవార్డు వైస్సార్సీపీ వార్డ్ ప్రెసిడెంట్ సంకాబక్తుల సన్యాసి రావు, జెర్రిపోతుల ప్రసాద రావు, మారోజు శ్రీనివాసరావు, పెదబాబు, టీ యాల్ యాఫ్ ప్రెసిడెంట్ బేహరా వెంకటరత్నం, వాసుపల్లి రాజు, సారిపిల్లి అరుణ, గుజరాపు రవి, కడియం ప్రసాద్, రామరాజు, పద్మ, ఆదివిష్ణు, యాసిన్, ముజేబుఖాన్, వాసుపల్లి ఫాలోవర్స్, వైస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేర్చడంలో వాలంటీర్లే కీలకం

### సర్పంచ్ కూండ్రపు వి.కె.వెంకునాయుడు



అచ్యుతాపురం : ప్రభుత్వ పథకాలు ప్రజలకు త్వరగా చేర్చడంలో వాలం టీర్లే కీలకమని సర్పంచ్ విమల కుమారి వెంకునాయుడు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన అచ్యుతాపురం సచివాలయంలో ప్రజా సేవలకు సంబంధించిన (సిటి జెన్ చార్టర్) అంశంపై నిర్వ హించిన గ్రామసభలో సర్పంచ్ మాట్లాడారు. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లు తది తర సేవలు త్వరగా అందించాలన్నారు. ఈ కార్య క్రమంలో కార్యదర్శి మనోహర్, పంచ దార్ల రవి, మూర్తి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## హిందుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ ఎమ్మెల్యేను అరెస్టు చేయాలి

కొయ్యూరు : హిందువులు తల్లిగా పూజించే గోమాతను సాధారణ జీవి అని దానిని చంపి తినడం పాపం కాదని, గోరక్షణ చట్టాలను ఎత్తివేయాలని వైసిపి నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరశిస్తూ బుధవారం కొయ్యూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండలాధ్యక్షులు అప్పలరాజు మాట్లాడుతూ పైన పేర్కొన్న విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డిని అరెస్టు చేసి కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొర్రు నూకరాజు, యల్లంకి నారాయణమూర్తి, బంకు రాము, గాలి దేముడు, మహిళ మోర్చ అధ్యక్షురాలు మచ్చల మంగతల్లి, దూరి సత్యవతి, దర్మజాగరణ సమితి కార్యకర్తలు మూరి, బాలకృష్ణ పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

### భవన నిర్మాణాలను పూర్తిచేయాలి - జేసీ(డీ) కీర్తి చేకూరి

కాకినాడ : గ్రామ, వార్డు సచివాలయాలుబీ రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలు, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లకు సంబం ధించి శాశ్వత భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి, లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలని జేసీ (డీ) కీర్తి చేకూరి సూచిం చారు. నిర్మాణ వ్యయ వివరా లను ఎప్పటి కప్పుడు ఆన్‌లైన్ చేయాలని, శాశ్వత భవనాలను త్వరిత గతిన వినియోగంలోకి తెచ్చేం దుకు కృషిచేయాలని స్పష్టం చేశారు.

# గోవధ నిషేధం చట్టాన్ని రద్దు చేయాలని చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను నిరసిస్తూ

## భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం




విశాఖపట్నం : జివియంసి ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద ఎమ్మిగనూరు శాసనసభ్యులు చెన్నకేశవరెడ్డి గోవధ నిషేధం చట్టాన్ని రద్దు చేయాలని చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను నిరసిస్తూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరిగింది. విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్య క్షులు, మాజీ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరు వాత, హిందువుల మనోభావాలు దెబ్బతినే రీతిగా ఇక్కడ పుణ్యక్షేత్రాలు మరియు దేవాలయాలపై దాడులు జరుగు తున్నాయని అన్నారు. ఈ రాష్ట్రంలో ప్రభుత్వం పని చేస్తున్నదా లేదా అనే సందేహం కలుగు తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి పూడి తిరుపతిరావు మాట్లాడుతూ గో సంరక్షణను అపహాస్యం చేస్తూ, హిందువుల మనోభావాలను కించపరిచిన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు అసెంబ్లీ పరిధిలో బక్రీదు పండుగ సందర్భముగా అక్రమంగా గోమాతలను కభేళాలకు తరలిస్తున్న సమయంలో, స్థానిక కార్యకర్తలు అడ్డుకొని తగుచర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ వారిని అభ్యర్థించడం జరిగిందని, అయినా కూడా పోలీస్ శాఖ నుండి ఎటువంటి స్పందన లేదని, అప్పుడు స్థానిక ముస్లిం ముష్కరులు అక్కడికి వచ్చి పోలీస్ వారి సమక్షములోనే కార్యకర్తలను తీవ్రముగా కొట్టడం, వారి పరిస్థితి ప్రమాదకరంగా ఉండడముచే స్థానిక ఆసుపత్రికి తరలించారని, ఈ సంఘటనలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడాన్ని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని, బాధిత కార్యకర్తలలో దళిత సోదరుడు ఉన్నపటికి కూడా, వారి రక్షణార్థము ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ చట్టాలను కూడా పరిగణలోనికి తీసుకోక వారికి న్యాయం చేకూర్చలేదని, సంఘటన జరిగి వారంరోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు పోలీస్ వారు దాడి చేసిన దుండగులపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నదని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రవీంద్ర మాట్లాడుతూ మన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ - 48 గోవధ గురించి చాల స్పష్టంగా తెలిపిందని, గోవును మనం వేదాలలోను, అనాదిగా వస్తున్న సంప్రదాయాలలోను దేవతగా పూజిస్తున్న మన దేశంలో గో హత్యలను పూర్తిగా నిషేధించాలని, 1977 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధ చట్టం కూడా గోహత్యలు చేయకూడదని చాల స్పష్టంగా తెలుపుతుందని, తరువాత ప్రధానమంత్రి గారు 2014 లో అధికారం లోకి వచ్చిన తరువాత వారు ప్రవేశపెట్టిన చట్టంలో కూడా గోవధను పూర్తిగా నిషేధించడం జరిగిందని, ఆ చట్టంలో లేగదూడలను కానీ, పాలివ్వని ఆవులను కానీ అమ్మకం నిషేధమని తెలపడం జరిగిందని, గోవులను కేవలం వ్యవసాయాధారిత అవసరాల కోసం మాత్రమే విక్రయించాలి కానీ, మాంసం కోసం గోవుల విక్రయాలు జరపకూడదని ఆ చట్టంలో నిర్దేశించడం జరిగిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఒక స్పష్టమైన హిందూ వ్యతిరేక అజెండాతో పాలన సాగిస్తున్నట్లు స్పష్టమౌతోందని, అధికార పార్టీకి చెందిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి, ముస్లిం సంతుష్టికరణ విధానాన్ని ప్రోత్సహిస్తూ వారి సమక్షంలో కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో పాటు, గో సంరక్షణ చట్టాలు ఇప్పుడు అవసరంలేదని, వెంటనే ఎత్తివేయాలని ఎమ్మెల్యే డిమాండ్ చేయడంతో, ఈ దేశంలోని కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని, సెక్యులరిజం ముసుగులో గోసంరక్షణ చట్టాలను అవహేళన చేస్తూ ముస్లిం విధానాన్ని ప్రోత్సహిస్తూ మెజారిటీ ప్రజల మనోభావాలను దెబ్బతీసేవిధంగా మాట్లాడిన ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి ని తక్షణమే బర్తరఫ్ చేయవలసినదిగా భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుందని జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.కె.సుహాసిని ఆనంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ కొప్పిశెట్టి, జగపతి రాజా బహదూర్, బీజేపీ అరకు పార్లమెంట్ జిల్లా ఇంఛార్జి పరశురామ రాజు, జిల్లా కార్యదర్శి కొప్పిశెట్టి శంకర్ రావు, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లి శ్రీనివాసులు నాయుడు, ఎస్.ధానేశ్వర రావు, మరియు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు

# ఎంఆర్ కిట్స్ అందజేత

భీమునిపట్నం : సికింద్రాబాద్ జాతీయ బుద్ధి మాంద్యల సంస్థ మరియు విశాఖపట్నం సమగ్ర శిక్ష అధికారుల ద్వారా ఎం ఆర్ కిట్స్ బుదవారం పెందుర్తి భవిత సెంటర్ లో 80 మంది దివ్యాంగ విద్యార్థులకు అందజేశారు.అందులో భీమిలి భవితా కేంద్రం కు చెందిన వై.కమలేష్,ఐ.లీల, వి.ఊహశ్రీ ఎంఆర్ కిట్స్ అందు కున్నారు. భవితా సెంటర్ ఐ ఈ అర్ పి కేజీయాకుమారి మాట్లాడు తూ ఎంఅర్ కిట్స్ లోని వస్తువులు విద్యార్థులకు చాలా ఉపయో గమని తెలియజేశారు.

## మెట్టు వలస, బందవలస గ్రామాల్లో

# త్రాగు నీరు సౌకర్యం కల్పించాలి

### సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దీసరి గంగరాజు

అనంతగిరి : అనంతగిరి మండల పరిధిలో గల లంగుపర్తి పంచాయితీ మెట్టువలస, పెద్దబిడ్డ పంచాయితీ బందవలస గ్రామాల్లో మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల్లో ధర్నా చేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దీసరి. గంగరాజు మాట్లాడుతూ పెద్దబిడ్డ పంచాయితీ బందవలస గ్రామంలో సోలార్ సిస్టంతో ఏర్పాటుచేసిన మోటారు బోరు ఆపి అర్థాంతరంగా నీరు సరాపరా లేకుండ చేస్తున్నారు. మెట్టువలస గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా ఫీజులు ఖాళీ పోయి సరాపరాకల్పించాలి , ఆగిపోయిన సోలార్ ను మర మ్మతులు చేయటం లేదు. త్రాగునీరు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు.

కనుక వెంటనే మంచినీటి సమస్య పరిష్కారం చెయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గిరిజనులు, ధర్నాలో జన్ని భీమన్న. చందర్ రావు .సొంటారి.పొట్టన్న మహిళలు పాల్గొన్నారు.

# దేవరాపల్లిలో కలవర పెడుతున్న కరోనా కేసులు.!

- ఐదు గ్రామాల్లో 11 కేసులు నమోదు - భయాందోళనలో పల్లె ప్రజలు



దేవరాపల్లి : ప్రపంచ దేశాలలో కరోనా వైరస్ మహమ్మారి గడగడలాడిస్తున్న విషయం తెలిసిందే, అయితే ఇప్పటికే రెండు దశల్లో పూర్తి చేసుకున్న కరోనా వైరస్ మూడో దశలో కూడా కరోనా వైరస్ భయపడుతుంది. అనడానికి నిదర్శనం మండలంలోని 11 కేసులు నమోదు కావడం విశేషం ఈ విషయాన్ని స్థానిక పీహెచ్సీ వైద్యాధికారిణి ఎస్. లలిత మాట్లా డుతూ, మండలంలోని రైవాడ -2, మారేపల్లి -1, తెనుగుపూడి-1, గరిశింగి-6, ఏ. కొత్తపల్లి -1, కరోనా వైరస్ కేసులు నమోదైనట్లు ఆమె తెలిపారు. ఈ మహమ్మారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి గ్రామంలోనూ 45 సంవత్సరాల కలిగినవారు తప్పక టీకా వేయించుకోవాలని ఆమె సూచించారు. అనవసరంగా బయట తిరగడం మంచిది కాదని, ఒకవేళ పనిపై బయటికి వెళ్లినప్పుడు తప్పగా విధిగా మాస్కు ధరించాలని, కనీస బౌతికదూరం తప్పక పాటించాలని ఆమె ప్రజలకు సూచిస్తున్నారు.

# సాహసోపేత నిర్ణయాని కి తెరలేపిన చైర్ పర్సన్

- వార్డుల్లో తిరిగి సౌకర్యాలపై ఆరాధిస్తున్న ఆదిలక్ష్మి

- ఎమ్మెల్యే సూచన మేరకే ఇరవై ఎనిమిది వార్డుల్లో పర్యటిస్తానంటూ ప్రజలకు హామీ



మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి



వార్డుల్లో పర్యటిస్తున్న చైర్పర్సన్ మరియు జీఎన్ఆర్

విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకునేందుకు నర్సీపట్నం మున్సిపల్ చైర్పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి ఒక సాహసోపేత నిర్ణయాన్ని చేపట్టారు. బుధవారం మున్సిపాలిటీలోని 17 18వ వార్డులో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధికారులను, పార్టీ నాయకులను, వెంటబెట్టుకుని రెండు వార్డు లూ పర్యటించారు. ప్రజల వద్దకు వెళ్లి డ్రైనేజీ వ్యవస్థ ఎలా ఉంది, వీధి లైట్లు వెలుగుతున్నాయా...? మంచినీటి సమస్య ఏమైనా ఉంటే తెలియజేయండి...! అంటూ ఆమె ప్రజలను అడిగి విషయాలను తెలుసుకొని నమోదు చేసుకుంటున్నారు. అధికార పార్టీ నాయకులు అయినప్పటికీ... ప్రజల వద్దకు వెళ్లి మీ సమస్య ఏమిటో చెప్పండి , అని తెలుసుకునే ప్రయత్నాన్ని గతేడాది ముందుగా.... స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రారంభించారు. నాతవరం మండలం మొత్తం పర్యటించారు. ప్రస్తుతం మున్సిపాలిటీలో చైర్ పర్సన్ స్థానిక ఎమ్మెల్యే సూచన మేరకు పర్యటన చేపట్టానని విలేకరులకు తెలిపారు. సీనియర్ వైఎస్ఆర్ సీపీ నాయకులు గుడబండి నాగేశ్వరరావు(జి.యన్.ఆర్) శెట్టి మోహన్, స్వామి నాయుడు తదితరులు ఉన్నారు. కమీషనర్ కనకారావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన అనంతగిరి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ రామలక్ష్మి మరియు డైరెక్టర్లు



అనంతగిరి : ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ కొర్ర రామలక్మి డైరెక్టర్లగ పోయి వరలక్మి,బాక సన్యాసిరావు బుధవారం వై ఎస్సార్ సిపి కార్యకర్తల నాయ కుల నడుమ ప్రమాణ స్వీకారం అనంతరం భాద్యతలు చేపట్టారు. కార్యక్రమంలో భాగంగా నూత నంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్ కొర్రా రామలక్ష్మి మాట్లా డుతూ నన్ను నమ్మి ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘం బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అలాగే సహకరించిన మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రభుత్వం నన్ను అప్పగించిన బాధ్యతను మనసు వాచకర్మాన తో చిత్తశుద్ధితో పనిచేసి వ్యవసాయ సహకార సంఘాన్ని బలోపేతం చేస్తానని రాజకీయానికి అతీతంగా రైతుల వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని సమన్వాయంతో ముందుకు వెళ్తామని రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటామని విలేకరులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో వై ఎస్సార్ సిపి నాయకులు శెట్టి ఆనంద్ గంగన్నదొర రామరాజు స్వామి సర్పంచ్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గొలగాని వీరారావు బుజ్జి ఆధ్వర్యంలో

# దోమల నివారణ కార్యక్రమం



విశాఖపట్నం : దోమల నివా రణకు సీఎం హెచ్ఓ శాస్త్రి, మలేరియా మరియు వార్డ్ శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస రావు కలిసి శ్రీనగర్ ప్రాంతాల్లో వార్డ్ కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి ఆధ్వర్యంలో దోమలు పెరగటానికి గల కార ణాలు, దోమలు ని నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని, ఇందుకు ప్రజలు వారి వారి ఇంటి పరిస రాలను శుభ్రంగా ఉంచు కోవాలి అని కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి కోరారు.

# సంక్షేమ ఫలాల అమలులో సమన్వయంతో వ్యవహరించాలి

కాకినాడ : రైతుల సంక్షేమం,వ్యవసాయ రంగ అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు,కార్యక్రమాల ఫలాలను పూర్తిస్థాయిలో అందించేందుకు వీలుకల్పించే ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను యుద్ధప్రాతిపదికన 100 శాతం పూర్తి చేయాలని ఇన్ఛార్జ్ కలెక్టర్, జేసీ (రెవెన్యూ) డా.జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని వివేకానంద సమావేశ మందిరం నుంచి జేసీ (డీ) కీర్తి చేకూరి, జేసీ (హెచ్) ఎ.భార్గవ్తేజ,అసిస్టెంట్ కలెక్టర్ గీతాంజలి శర్మ,డీఆర్వో సీహెచ్ సత్తిబాబు తదితరులతో కలిసి ఇన్ఛార్జ్ కలెక్టర్ వర్చువల్ విధానంలో జిల్లా,డివిజనల్, మండలస్థాయి అధికారులతో అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఇన్ఛార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్య సంక్షేమ పథకాలు,కార్యక్రమాల అమలు విషయంలో సమన్వయంతో వ్యహరిస్తూ జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఈ-క్రాప్ నమోదు వ్యవస్థను ఆధునికరించామని అందువల్ల ఈప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు,పురుగు మందులు, ఎరువులు అందేలా ఆర్బీకే స్థాయిలో చర్యలు తీసుకోవాలని, తనిఖీలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. ఆర్బీకేలు, బ్యాంకింగ్ బిజినెస్ కరస్పాండెంట్లు అనుసంధానంతో రైతులకు సకాలంలో పంట రుణాలు అందేలా చూడాలని సూచించారు.

# వారిని అలా చూడకండి

## ఏరియా ఆస్పత్రి సూపరిడెంట్ డాక్టర్ డేవిడ్



ఏఆర్టీ కేంద్రం లో పౌష్టికాహారం పంపిణీ చేసిన డాక్టర్ పల్నాటి

విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : ఎయిడ్స్ వ్యాధి సోకిన పిల్లలకు పట్ల వివక్షత చూపదని ఏరియా ఆస్పత్రి సూపరిడెంట్ డాక్టర్ డేవిడ్ కోరారు.ఎయిడ్స్ సోకిన చిన్నారులకు వైఆర్జి కేర్ సంస్థ చిన్నారులకు పోషకఆహారాన్ని ఉచితంగా పంపిణీ చేశారు.బుదవారం నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో ఉన్న ఏ ఆర్ టి కేంద్రం సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పల్నాటి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏజెన్సీలోని జీకేవీధి, చింతపల్లి, కొయ్యూరు తదితర మండలాలకు సంబంధించి ఎయిడ్స్ వ్యాధి బారిన పడిన చిన్నారులకు పెంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి పరిధిలో 2251 ఎయిడ్స్ కేసులు ప్రస్తుత నమోదై ఉన్నాయి అన్నారు.

ఇందులో చిన్నారుల సంఖ్య మూడు డిజిట్లు దాటకముందే తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో వై ఆర్ జి డిస్ట్రిక్ట్ మేనేజర్ సుధాకర్ , ఏరియా ఆసుపత్రి ఏఆర్టి సిబ్బంది ప్రసాదు, శివరామకృష్ణ, ఐసిటిసి ల్యాబ్ టెక్నీషియన్ శాస్త్రి, చైల్డ్ కేర్ స్పెషల్ ఫెసిలిటేటర్లు ఝాన్సీ, శ్రీదేవి తదితర సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గోమాత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి ని వెంటనే బర్తరఫ్ చేయాలి - పడాల నాగు



అన్నవరం/శంఖవరం : హిందువులకు ఎంతో పవిత్రమైన గోమాత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ శంఖవరం బీజేపీ మండల మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం శంఖవరం తహసీల్దారు కార్యాలయం ముందు దర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పడాల.నాగు మాట్లాడుతూ హిందువులు దేవతగా పూజించే గోవును కోసుకొని తింటే అభ్యంతరం ఏంటని అన్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి వెంటనే బర్తరఫ్ చేయాలని,తరచూ హిందూ దేవాలయాలపై దాడులు జరిగినా,ఇప్పటి వరకు ఏ ఒక్కరిని అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వైఖరిపై తీవ్రంగా విరుచు కుపడ్డారు.అదేవిధంగా మండల ఇంచార్జ్ కృష్ణరావు మాట్లాడుతూ హిందు వుల మనో భావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడిన చెన్నకేశవ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే బీజేవైఎం సభ్యులు వెంకన్నదొర మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతిసే విధంగా మాట్లాడిన ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి క్షమాపణ చెప్పాలని గోవు మీద గోరక్షణ చట్టంపై నాలెడ్జి లేకుండా మాట్లాడం సరైన పద్ధతి కదని మండిపడ్డారు. జిల్లా కార్యదర్శి బాలుదొర మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి హిందూ దేవాలయలపై దాడులు పెరిగి పోయాయని వాటిని అరికట్టి కఠిన చర్యలు తీసుకోకపోతే రాబోయే ఎలక్షన్ లో వైసీపీ భారీ మూల్యం చెల్లించుకొవలసి వస్తుందని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బొమ్మిడి.లోవరాజు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కొయ్య.శ్రీను,కిసాన్ మోర్చా అధ్యక్షులు బాలిపల్లి.చక్రి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి పండగ వేడుకలు



మాధవధార : గ్రామ దేవత అయిన కుంచమాంబ, కొత్త మహాలక్ష్మి, కనక మహాలక్ష్మి పండగలో భాగంగా గురు వారం ఉదయం శ్రీ కనకమహాలక్ష్మి అమ్మ వారి పండుగను అత్యంత వైభ వంగా నిర్వహిస్తున్నట్లు మాధవ యువజన సమాజం అధ్యక్షులు సనపల బంగార్రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ సీతన గార్డెన్స్ లో వెలసిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి కి కోవిడ్ నిబంధనలు పాటిస్తూ గురువారం ఉదయం పండుగను నిర్వహిస్తున్నట్లు. అమ్మవారి దర్శనాలు భక్తులకు ఇవ్వడంలేదని, భక్తులు తప్పనిసరిగా తమ ఇంటి వద్దే అమ్మవారిని పూజించు కోవాల్సింది గా ఆయన కోరారు. సదరం పట్టు నుంచి సాయంత్రం నిరాడంబరంగా గ్రామ పూజారులు అయినా కంచరాన వరదరాజులు, కంచరాన జగదీష్, కంచరాన ప్రసాదులు సదరం పట్టు నుంచి మాధవధార పురవీధుల గుండా సీతన గార్డెన్స్ లో వెలసిన ప్రధాన ఆలయం దగ్గర అమ్మవారి ప్రతిమలను ఊరేగింపుగా తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పండగ పరిపూర్ణం అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలపై దాడి చేయటం నీతిమాలిన చర్య

## భీమిలి టీడీపీ నియోజకవర్గ ఇన్ఛార్జ్ కోరాడ రాజబాబు



భీమునిపట్నం : రాష్ట్రంలోని సహజ వనరులను వైసిపి బందిపోట్లు దోచుకుంటున్నారు ఎన్ని దాడులు, అరెస్ట్ చేసిన వైసిపి నేతల సహజ వనరుల దోపిడీపై టిడిపి పోరాటం ఆగదని భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ కోరాడ రాజబాబు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయం లో బుదవారం విలేఖర్ల సమావేశం లో మాట్లాడుతూ అధికారంలోకి వస్తే ప్రజలకు నవరత్నాలు పంచుతామని చెప్పిన వైసిపి నేతలు అధికారంలోకి వచ్చాక అడ్డొచ్చిన వారిపై దాడులు చేస్తున్నారని అన్నారు.కృష్ణాజిల్లా మైలవరం నియోజకవర్గంలో జి కొండూరు మండలం గడ్డ మనుగ గ్రామం ఫారెస్ట్ లో లో వైసీపీ నేతల అక్రమ మైనింగ్ నీ వెలికితీసేందుకు వెళ్లిన దేవినేని ఉమా మహేశ్వరరావు పై వైసిపి గూండాలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.దేవినేని ఉమా కారులో ఉంటే కారు అద్దాలు పగులకొట్టి ఆయనపై దాడి చేసిన వైసిపి గుండాలను వదిలేసి దేవినేని ఆయనతోపాటు దాడిలో గాయపడిన మరో 18 మంది పై అక్రమ కేసులు పెట్టడం ఏంటి అని ప్రశ్నించారు. ఆయనపై హత్యాయత్నం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులుఏవిధంగా పెడతారని దేవినేని ఉమా , ఆయనతోపాటు మరో 18 మందిపై పెటిన కేసు సెక్షన్స్ ప్రశ్నించే ప్రతిపక్షాలపై దాడి చేయటం నీతిమాలిన చర్య అని అన్నారు. ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ప్రోద్బలంతోనే ఈ దాడి జరిగిందనీ అన్నారు. దాడిలో నిందితులను వదిలేసి దాడిలో బాధితులైన దేవినేని ఉమా ను అరెస్టు చేయడం అప్రజాస్వామికం చట్టాన్ని ఉల్లంఘిం చడమేనని అన్నారు. దేవినేని ఉమామహేశ్వర రావు పై దాడికి పాల్పడిన వైసిపి గూండాలను కఠినంగా శిక్షించాలని వైసీపీ అవినీతిపై పోరాడటానికి వెనక్కు తగ్గే ప్రసక్తే లేదనీ టీడీపీ ఎప్పుడూ పోరాటం కొనసాగిస్తూనే ఉంటుందనీ. ఈ అక్రమ అరెస్టులకు దాడులకు బెదిరింపులకు భయపడ మని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు , మాజీ కౌన్సిలర్ లు నరేంద్ర ,చురకల రమణ, కాసరపు ఎల్లాజీ, కొక్కిరి.అప్పన్న, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో గోవధ నిషేధించాలి



మధురవాడ : రాష్ట్రంలో గోవధ నిషేదించేలా ప్రభుత్వం చర్యలు చెప్పట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేసారు. గోవధపై కర్నూల్ జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలపై బుధవారం రాష్ట్ర ఎస్సి యువమోర్చ నాయకుడు ప్రమోద్ చక్రవర్తి ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వుడా కాలొనీ నుంచి కార్ షెడ్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం జాతీయ రహదారి పై బైఠాయించి ఎమ్మెల్యే చెన్న కేశవరెడ్డి పై వ్యతిరేఖ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా చక్రవర్తి మాట్లా డుతూ గోవులను హిందువులు ఎంతో పవి త్రంగా చూస్తారని, అటువంటి గోమాతను వాటి మాంసను తింటే తప్పు ఏంటాని, వదిస్తే వధిస్తారని వాఖ్యనించటం పై మండి పడ్డారు. చెన్నకేశవరెడ్డి భాధ్యత రహితంగా చేసిన వాఖ్యలను వెంటనే ఉపసంహ రించుకొని హిందువులకు క్షమాపణలు చెప్పలని లేదంటే ఉద్యమం ఉద్రిక్తం చేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి విశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్విఎస్ దిలీప్ వర్మ, 5,6,7,8 వార్డు అధ్యక్షులు జి పవన్, ఏ సురేంద్ర కుమార్, పి శ్రీనివాస్, రాఘవ కుమార్, బ్రహ్మాజీ, శివాజీ రాజు, ఫణి కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీఎంఆర్ డీఏ ప్రణాళికపై ప్రజా సదస్సులు నిర్వహించండి!

**- అభ్యంతరాలపై గడువు పెంచాలి**

**- లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి**



విజయనగరం : విశాఖ మహా ప్రాంత అభివృద్ధి సంస్థ(వీఎం ఆర్ డీఏ)రూపొందించిన బృహత్తర ప్రణాళిక (మాస్టర్ ప్లాన్)2041 ముసాయిదా పై ప్రజలకి అనేక అనుమానాలు ఉన్నాయని వాటిని తొలగించేందుకు వీ.ఎం.అర్.డీ.ఏ అధికారులు, విజయనగరం కార్పొరేషన్ అధికారులు ప్రజలతో విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేయాలని లోక్సత్తాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. బుధవారం కార్పొరేషన్ కార్యా లయంలో ఏర్పాటు చేసిన విశాఖ మహా ప్రాంత అభివృద్ధి సంస్థ రూపొందించిన బృహత్తర ప్రణాళిక చిత్ర పటాన్ని పరిశీలించిన అనంతరం నగర కమిషనర్ వర్మ తో సమావేశమయ్యారు. అనంతరం విలేకరులతోభీశెట్టి మాట్లాడుతూ రెండు జిల్లాల్లో వీఎం ఆర్ డీఏ మొత్తం పరిధి 7328.86 చదరపు కిలోమీటర్లు ఉందని,బృహత్తర ప్రణాళికలో రూపొందించింది 4873.38 చదరపు కిలోమీటర్లు మాత్రమేనని, విజయనగరం, విశాఖపట్నం జిల్లా ల్లో 35 మండలాలు ప్రణాళికలో ఉన్నాయని,భారీ ఎత్తున రహదారులు నిర్మిస్తే పంట పొలాలు పోయి తమకుటుంబాలు రోడ్డున పడిపోతాయని రైతులు,జీవితాంతం కూడబెట్టుకొని ఇళ్ల స్థలాలు కొని కట్టుకున్న ఇల్లు పోతే తామెలా బ్రతకాలని ప్రజలు ఆందోళన చెందుతున్నారని అందరికీ సమాధానం చెప్పి సంతృప్తి పరచవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నగర కమిషనర్ దృష్టి కి తీసుకు వచ్చామని భీశెట్టి అన్నారు. అభివృద్ధి జరగాలని అందరం కోరుకుంటామని కానీ అభివృద్ధి పేరుతో నచ్చినట్టు చెయ్యడం సరికాదని,ప్రజల ఆవేదన ఆక్రందన పాలకులు అర్థం చేసుకుని ఫిర్యాదులకు గడువు పెంచాలని కోరారు,వీఎం ఆర్ డీఏ తయారు చేసిన బృహత్తర ప్రణాళిక దాదాపు తొంబై శాతం ప్రజలకు తెలియదని,ఇప్పటికే విజయనగరం, పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుండి దాదాపు 15 వందల ఫిర్యాదులు విశాఖ వీఎం ఆర్ డీఏ కార్యాలయం కి చేరాయంటే పరిస్థితి ని అధికారులు అర్థం చేసుకోవాలని,జిల్లా లోని మంత్రులు, ఎమ్మెల్యేలు దీనిపై దృష్టి సారించాలని త్వరలోనే వీఎం ఆర్ డీఏ కమిషనర్ వెంకటరమణారెడ్డి కలిసి పరిస్థితి వివరిస్తామని భీశెట్టి అన్నారు.

# విశాఖ స్టీల్ బిసి గేటు వద్ద ఉక్కు నిర్వాసితులు ధర్నా

**- స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణను నిరసిస్తూ కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు**



గాజువాక : ఇళ్ళుభూములు త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చెయ్యాలి,మిగులు భూములను నిర్వాసితులకు ఇవ్వాలి అంటూ ఉక్కు నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం బిసి గేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్కు కోసం భూములిచ్చిన నిర్వాసితులకు ఇంత వరకు న్యాయం చేయలేదని, శాశ్వత ఉపాధి కల్పించలేదని కేంద్ర ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ పరం చేస్తే సహించేది లేదని, ప్రభుత్వరంగ సంస్థ గానే కొనసాగించి, ఉక్కు నిర్వాసితులకు తగిన న్యాయం చేయాలని లేనియెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో గాజువాక వైకాపా ఇంచార్జ్ తి ప్పల దేవన్ రెడ్డి, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు మంత్రి రాజశేఖర్, ఆదినారాయణ, పులి రమణారెడ్డి,ఉక్కు నిర్వాసితుల సంఘం నాయకులు, నిర్వాసితులు వైకాపా నాయకులు మారంపూడి పరదేశి, పల్లా చిన్ని తల్లి,ధర్మాల శీను, యువ శ్రీ, రోజా రాణి, రమణ రెడ్డి, గొంతెత్తి శ్రీనివాసు, చక్రి, మంత్రి శంకర్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ చేయించాలని మంత్రి కొడాలి నానికి

**గుంటూరు జిల్లా నిజాంపట్నంలో ఎంపీడబ్ల్యూగా పనిచేస్తున్న తులసి వినతి**



గుడివాడ : గుంటూరు జిల్లా నిజాంపట్నంలోని బీసీ వెల్ఫేర్ బాలుర పాఠశాలలో ఎంపీడబ్ల్యూగా పనిచేస్తున్న డీ తులసి తనను బదిలీ చేయించాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహా రాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ను కోరారు. బుధవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివా సంలో మంత్రి కొడాలి నానిని బీసీ వెల్ఫేర్ బాలుర పాఠశాల ఎంపీడబ్ల్యూ తులసి కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2018 నుండి పనిచేస్తున్నానని, చిత్తూరు జిల్లా తిరుపతికి చెందిన కే మోహన్తో త్వరలో వివాహం జరగనుందని చెప్పారు. నిజాంపట్నం నుండి నెల్లూరు, వెంకటగిరి, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో ఎక్కడికైనా బదిలీ చేయించాలని కోరారు. దీనిపై మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ ఈ విషయాన్ని విద్యాశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడతానని చెప్పారు. ఎంపీడబ్ల్యూగా పనిచేస్తున్న తులసి అర్హతలను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరతానని మంత్రి కొడాలి నాని తెలిపారు.

# సమ న్యాయమే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ వెల్లడి




శ్రీకాకుళం : రాష్ట్రంలోని అన్ని వర్గాలతో పాటు ఎస్.సిలు, ఎస్.టిలకు కూడా సమన్యాయాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రెవిన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ వెల్లడించారు. జిల్లాలో ఎస్.సిలు, ఎస్.టిలపై జరిగిన అత్యాచారాలు, అకృత్యాలు, దాడులపై ప్రభుత్వం తీవ్రంగా స్పందిస్తుందని, దోషులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేసారు. ఇది ప్రజాస్వామ్య దేశమని, ప్రతీ ఒక్కరికి సమన్యాయం తప్పక లభిస్తుందని అభిప్రాయపడ్డారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎస్.సి., ఎస్.టి అత్యాచార నిరోధక చట్టం, అట్రాసిటీ కేసులపై విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సమావేశం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఇతర జిల్లాలతో పోలిస్తే జిల్లాలో మెరుగైన స్థితి కనిపిస్తుందని ఇది శుభపరిణామమని అన్నారు. ఎస్.సిలు, ఎస్.టిలు తమ హక్కులు గురించి ఏ విధంగా ప్రశ్నిస్తున్నారో, అంతే బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. రాష్ట్రంలోని ఎస్.సిలకు ప్రత్యేక గౌరవాన్ని తీసుకువచ్చే విధంగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, అందువలనే జిల్లాలో వైషమ్యాలు తక్కువగా ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఎస్.సిలు,ఎస్.టిల విషయంలో ఎక్కడైనా చిన్న చిన్న పొరపాట్లు జరిగితే దాన్ని సరిదిద్దుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఎస్.సిలు, ఎస్.టిల సమన్యాయం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి విశేషకృషి చేస్తున్నారని, వారితో పాటు జిల్లా కలెక్టర్, జిల్లా అధికారులు కూడా సహకరిస్తున్నారని తెలిపారు. కమిటీ సభ్యురాలైన నిమ్మక కళావతి కుటుంబానికి జరిగిన విషయంపై ఉపముఖ్యమంత్రి స్పందిస్తూ, కళావతి కుటుంబం ఒంటరిగా పోరాటం చేయడం బాధ కలిగిస్తుందని, ఆమె ఒంటరే అయినప్పటికీ ప్రభుత్వం అన్నివిధాల తగు న్యాయం చేస్తుందని, ఇందుకు పోలీసుల సహకారం తీసుకోవాలని కోరారు. జిల్లాలో ఎస్.సిలకు, ఎస్.టిలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే తక్షణమే తమ సమీప పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయాలని, అప్పటికీ స్పందించకుంటే తమ పై అధికారులు లేదా జిల్లా కలెక్టర్ ను సంప్రదించవచ్చన్నారు. అలాగే తమను కూడా సంప్రదించి తమ సమస్యలను తెలియజేసుకోవచ్చని, బాధ్యులు ఎంతటివారైన తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అయితే ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని దుర్వినియోగం చేసుకోరాదని హితవు పలికారు. అణగారిన అన్నివర్గాల వారికి సమతుల్యత పాటిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వివిధ పదవులను కట్టబెట్టడం జరిగిందని, ఉపముఖ్యమంత్రి పదవినే ఎస్.సి మహిళకు కట్టబెట్టిన సంగతిని ఉపముఖ్యమంత్రి గుర్తుచేసారు. అలాగే సమర్ధవంతమైన ఎస్.సి,ఎస్.టి మంత్రులు ప్రభుత్వంలో ఎందరో ఉన్నారని, ఇది శుభపరిణామమని అన్నారు. అన్నివర్గాల సమస్యల పరిష్కార దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని, అధికారులంటే ప్రభుత్వానికి అపారమైన గౌరవమని ఉపముఖ్యమంత్రి తెలిపారు. తప్పు జరిగితే దోషులు ఎంతటి వారైన వదలిపెట్టబోమని, చట్టానికి ఎవరూ అతీతులు కారని ఉద్బోదించారు. ఇప్పటివరకు పెండింగులో ఉన్న అట్రాసిటీ, అత్యాచార కేసులను తక్షణమే విచారణ జరిపి వాటిని పరిష్కరించాలని అధికారులను కోరారు. భవిష్యతులో ఏ ఒక్కరూ తమకు న్యాయం జరగలేదని రాకూడాదని, అటువంటి సమాజం జిల్లాలో ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ ప్రభుత్వం అందరి ప్రభుత్వమని, అందరూ క్షేమంగా ఉండాలనే ప్రభుత్వం పనిచేస్తుందని ఉపముఖ్యమంత్రి వివరించారు. పాలకొండ శాసనసభ్యులు విశ్వసరాయి కళావతి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఇటువంటి సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ తగిన న్యాయం జరగడం లేదని, ఇప్పటికైనా మరింత న్యాయం జరిగేలా ఈ సమావేశం చర్యలు తీసుకోవాలని కోరారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో చిల్లంగి, చేతబడి పేరుతో అమాయక కుటుంబాలను మానసికంగా కృంగదీసి, అమానుషంగా గ్రామాల నుండి వెలివేస్తున్నారని, అటువంటి వారిని ఆదుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేయగా జన విజ్ఞాన వేదిక ద్వారా మారుమూల ప్రాంతాల్లో అవగాహన సదస్సులను నిర్వహించి గిరిజనుల్లో మార్పును తీసుకువస్తామని వై.సి.బి డైరక్టర్ యం.ప్రసాదరావు జిల్లా కలెక్టర్ కు వివరించారు. సీతంపేటలో అత్యాచారానికి గురైన ఐదేళ్ల బాలికది నిరుపేద కుటుంబమని, నివశించేందుకు సరైన గృహం కూడా లేదని, కావున ఆమెకు గృహాన్ని మంజూరుచేయాలని కోరగా కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే గృహంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని పాలకొండ ఆర్.డి.ఓను ఆదేశించారు. తమ నియోజకవర్గంలోని పలు యస్.సి కాలనీల్లో కనీస సౌకర్యాలు కూడా నోచుకోలేదని, దీనిపై యస్.సి.కార్పొరేషన్ ను సంప్రదించినప్పటికీ ఎటువంటి నిధులు మంజూరుకాలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిర్వహిస్తున్న నాడు %--% నేడు కార్యక్రమం క్రింద కనీస మౌలికవసతులు కల్పించాలని ఆమె కలెక్టర్ ను కోరారు. ఎస్.సి.ఎస్.టి బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీచేయలేదని, వాటిని భర్తీచేయాలని కోరగా పోస్టుల వివరాలను సేకరించి నోటిఫికేషన్ జారీచేయాలని సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులను కలెక్టర్ ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగులో ఉన్న అట్రాసిటి, అత్యాచార కేసులను డి.ఎస్.పిలు స్వయంగా పర్యవేక్షించి బాధితులకు తగు న్యాయం చేయాలని కోరారు. రానున్న సమావేశానికి ఎటువంటి కేసులు పెండింగు లేకుండా చూడాలని, కావున వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించాలని కోరారు. ఎస్.సిలు,ఎస్.టిల మీద జరుగుతున్న దాడులు, అఘాయిత్యాలను పారద్రోలేందుకే ఈ సమావేశాలను నిర్వహిస్తున్నామని, అందుకు తగిన విధంగా అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్ధార్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్.సి,ఎస్.టిలపై జరుగుతున్న దాడులపై ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్లు ఉన్నాయని, బాధితులు ఎవరైనా తమకు అన్యాయం జరిగితే ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. కేసులను బట్టి నిర్ధేశించిన గడువులోగా పరిష్కరించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

కొన్ని ప్రత్యేకమైన కేసులను బట్టి కొంత సమయం పట్టే అవకాశం ఉందని, కాని నిజమైన దోషులను ఎప్పటికీ విడిచిపెట్టబోమని, బాధితులకు తగు న్యాయం తప్పక చేసి తీరుతామని ఎస్.పి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఆర్.శ్రీరాములునాయుడు, జిల్లా రెవిన్యూ అధికారి బలివాడ దయానిధి, టెక్కలి సబ్ కలెక్టర్ వికాస్ మర్మట్, పాలకొండ, శ్రీకాకుళం రెవిన్యూ డివిజినల్ అధికారులు టి.వి.యస్.జి.కుమార్, ఐ.కిశోర్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎ.రత్నం, యస్.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు కె.రామారావు, జిల్లా విద్యాశాఖాధికారి కె.చంద్రకళ, జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా మేనేజర్ బి.గోపాలకృష్ణ, నాన్ అఫీషియల్ సభ్యులు కంఠ వేణు, సతివాడ రామినాయుడు, బంటు దుర్గారావు, నిమ్మక కళావతి, స్వచ్ఛంధ సంస్థలు ప్రతినిధులు వై.సి.బి. డైరక్టర్ యం.ప్రసాదరావు, ఆర్ట్స్ సన్యాసిరావు, స్వీప్ కె.రమణమూర్తి, ఎస్.సి,ఎస్.టి సెల్ డి.ఎస్.పిలు, పబ్లిక్ ప్రోసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రోసిక్యూటర్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏషియన్ పెయింట్స్ సేవలు భేష్

**మత్స్యకార నాయకులు మేరుగు అచ్చిబాబు**



అచ్యుతాపురం : ఏషియన్ పెయింట్స్ యజమాన్యం చేస్తున్న సేవలు భేష్ అని వారు చేస్తున్న సేవలు గుర్తించాలని వైసిపి నాయకులు, మత్స్య కార నాయకులు మేరుగు అచ్చిబాబు అన్నారు. బుధ వారం ఆయన మాట్లాడుతూ మత్స్యకార గ్రామమైన పూడి మడకలో ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు చొరవతో ఏషియన్ పెయింట్స్ నిరోగ్ క్లినిక్ ను పూడిమడకలో ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన ఉచిత వైద్య సేవలు అంది స్తున్నారన్నారు. అలాగే పూడిమడక సముద్ర తీరంలో రాత్రి సమయంలో వేటకు వెళ్లేటప్పుడు, వచ్చేటప్పుడు మత్స్యకారులు పడే ఇబ్బందులను గుర్తించి తీరమంతా వెలుగు ఉండేలా సోలార్ దీపాలు ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు . సమాజ సేవ సహాయ సహకారాలు అందిస్తున్న ఏషియన్ పెయింట్స్ యజమాన్యానికి ప్రత్యేకంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# వ్యక్తి దారుణహత్య

గొలుగొండ : గొలుగొండ మండలంలో ఎల్లవరం పంచాయతీ శివారు గ్రామం జిల్లేడు పూడి గ్రామం లో దారుణ హత్యకు గురయ్యాడు. మాడుగుల ప్రాంతానికి చెందిన డ్రైవర్ కాయ గూరలు వ్యాపార స్తుడు గ్రామంలో వివాహితతో అక్రమ సంబం ధం ఏర్పాటు చేసుకోవడంతో రాత్రి 8 గంటల సమయంలో హత్య జరిగింది. విషయం తెలుసుకున్న గొలుగొండ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారు.

# మంచినీటీ సమస్య పరిష్కారం చేయండి

**- మెడికల్ క్యాంపు వెంటనే పెట్టాలి**

**- గిరిజన సంఘం కార్యదర్శి మామిడికృష్ణ**

అనంతగిరి : అనంతగిరి మండలం కాశీపట్నం పరిధిలోగల మండపర్తి గ్రామంలో గెడ్డనీరు త్రాగడం వలన సుమారు 30 మందికి మలేరియా జ్వరాలు, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు వస్తు న్నాయి. వెంటనే వైద్యాధికారులు స్పందించి మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరుగు తుంది. మంచినీటీ సమస్య పరిష్కారం చేయాలని, మెడికల్ క్యాంపు వెంటనే పెట్టాలని గిరిజన సంఘం కార్యదర్శి మామిడి కృష్ణ తెలిపారు. వెంటనే మంచినీటీ సమస్య పరిష్కారం చేయకపోతే మండల కార్యాలయా లు ముట్టడి చేస్తామని డిమాండ్ చేస్తు న్నామని తెలిపారు.

# అప్పన్న ను దర్శించుకున్న నూతన కలెక్టరు మల్లికార్జున



సింహాచలం : విశాఖ జిల్లా నూతన కలెక్టరు గా నియమితులైన ఏ.మల్లికార్జున బాధ్యతలు చేపట్టేముందు సింహాచలం శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారిని బుధవారం దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు ప్రొటోకాల్ ప్రకారం ఆయనకు దేవస్థానం ఈఓ సూర్యకళ, ఏఈఓ రాఘవ కుమార్, అధికారులు స్వాగతం పలికారు. దర్శన భాగ్యం, వేద ఆశీర్వాదం, ప్రసాదాలను అందించారు. జిల్లా కలెక్టర్ గా విజయవంతంగా పనిచేయాలని ఎన్నో మంచి పనులు చేయాలని అర్చకులు దీవించారు. కలెక్టర్ మల్లికార్జునకు కళ్యాణ మండపాన్ని కూడా చూపించిఆర్జిత సేవల గురించి ఈఓ సూర్యకళ వివరించారు.





విశాఖపట్నం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఏ.మల్లికార్జున ను మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తున్న పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ



పకృతి పరిరక్షణలో భాగంగా విశాఖపట్నం జిల్లా కలక్టరేట్ ప్రాంగణం లో మొక్కను నాటుతున్న జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున

## బాక్సింగ్ క్వార్టర్ ఫైనల్లో మరో ఇండియన్ బాక్సర్



టోక్యో: ఒలింపిక్స్ 69-74 కేజీల విభాగంలో ఇండియన్ బాక్సర్ పూజా రాణి క్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టింది. బుధవారం జరిగిన రౌండ్ ఆఫ్ 16 బౌట్‌లో ఆమె అల్జీరియా బాక్సర్ చాయిబ్ ఇచ్రాక్‌పై 5:0 తో గెలిచింది. మూడు రౌండ్లలోనూ ఐదుగురు జడ్జిలు పూజానే ఏకగ్రీవంగా విజేతగా తేల్చడం విశేషం. తన పవర్‌ఫుల్ పంచ్‌లతో ఆమె ప్రత్యర్థిపై పైచేయి సాధించింది. ఆమె మరో మ్యాచ్ గెలిస్తే చాలు.. ఇండియాకు పతకం ఖాయమవుతుంది.

## ఒలింపిక్స్ ప్రిక్వార్టర్స్‌లో పీవీ సింధు



టోక్యో: ఇండియన్ ఏస్ షట్లర్ పీవీ సింధు ఒలింపిక్స్ ప్రిక్వార్టర్స్‌లో అడుగుపెట్టింది. బుధవారం జరిగిన గ్రూప్ జే రెండో మ్యాచ్‌లోనూ ఆమె విజయం సాధించింది. హాంకాంగ్‌కు చెందిన ఎన్‌గన్ యితో జరిగిన మ్యాచ్‌లో 21-9, 21-16 తేడాతో వరుస గేమ్స్‌లో గెలిచింది. తొలి గేమ్‌ను 15 నిమిషాల్లోనే సునాయాసంగా సొంతం చేసుకున్న సింధుకు.. రెండో గేమ్‌లో ప్రత్యర్థి నుంచి ప్రతిఘటన ఎదురైంది. 14 పాయింట్ల వరకూ ఇద్దరూ హోరాహోరీగా తలపడ్డారు. అయితే ఆ తర్వాత పుంజుకున్న సింధు.. వరుసగా పాయింట్లు సాధించింది. సింధు తొలి మ్యాచ్‌లోనూ గెలిచిన విషయం తెలిసిందే. దీంతో గ్రూప్ జే టాపర్‌గా ప్రిక్వార్టర్స్‌లో అడుగుపెట్టింది.

# బాక్సింగ్ క్రీడలకు కేరాఫ్ 'విశాఖ'

- రాష్ట్ర స్థాయిలో 'సీఎం కప్' బాక్సింగ్ కి సన్నాహాలు
- ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాయల వెంకటరెడ్డి వెల్లడి




విశాఖపట్నం : జాతీయ అంతర్జాతీయ స్థాయిలో విశాఖ క్రీడాకారులు చక్కని గుర్తింపు పొందా రని, విశాఖపట్నం బాక్సింగ్ కు కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుందని మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్.ఎస్ శ్రీనివాస్ అధ్యక్షతన స్థానిక హోటల్ లో బుధవారం జరిగిన కార్య క్రమంలో ఆంధ్ర బాక్సింగ్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది.

ఈ అసోసియేషన్ కు రాష్ట్ర అధ్యక్షుడిగా కాయల వెంకట్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తన వంతు సాయంగా బాక్సింగ్ క్రీడల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. త్వరలో అట్టహాసంగా రాష్ట్రస్థాయి సీఎం కప్ బాక్సింగ్ పోటీలు నిర్వహించేందుకు సన్నాహా లు చేస్తానని హామీ ఇచ్చారు. ఎ.బి.ఎ ఉపాధ్యక్షురాలు, జి సి సి చైర్మన్ శోభ స్వాతి రాణి మాట్లాడుతూ ముఖ్య మంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో బాక్సింగ్ క్రీడకు మంచి రోజులు వచ్చాయన్నారు. ఈ కార్య క్రమంలో విశాఖపట్నం బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు యల్లపు రఘురాం, ఏయూ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృష్ణారెడ్డి,కాయల సూరారెడ్డి, పల్లా విటల్ కుమార్ యాదవ్, చెరువు, రవిశంకర్, యుగంధర్, జీవా, గొర్లె చందు తదితరులు పాల్గొన్నారు.







పరమ పవిత్రమైన చాతుర్మాస్య దీక్ష సందర్భంగా వేదపండితులు, విద్యార్థులతో హిమాలయ పాద ప్రాంతమైన ఋషికేష్ వద్ద గంగానదీ తీరాన విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి వారు, శ్రీశ్రీశ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి వారు.



విశాఖపట్నం జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఏ.మల్లికార్జున ను మర్యాద పూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేస్తున్న పాడేరు సబ్ కలెక్టర్ వి.అభిషేక్

# ఎమ్.ఎల్.ఎ చెన్నకేశవ రెడ్డిని బర్తరఫ్ చేయాలి

## బీజేపి ఎమ్.ఎల్.సి పి.వి.ఎన్ మాధవ్, కే.ఎన్.ఆర్ డిమాండ్




గాజువాక : గోమాత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మిగనూరు శాసనసభ్యులు చెన్నకేశవ రెడ్డిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం గాజువాక తహసీల్దారు కార్యాలయం ఎదుట బీజేపి గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు ఆద్వర్యంలో ముఖ్య అతిదిగా ఎ మ్మెల్సీ పి.వి.ఎన్ మాధవ్ హాజరై దర్నా చేసారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్సీ మాదవ్ మాట్లాడుతూ హిందువులు దేవతగా పూజించే గోవును కోసుకొని తింటే అభ్యంతరం ఏంటని అన్న ఎమ్మిగనూరు ఎమ్మెల్యే చెన్నకేశవ రెడ్డిని రాష్ట్ర సి.యం జగన్మోహన రెడ్డి వెంటనే బర్తరఫ్ చేయాలని తరచూ హిందూ దేవాలయాలపై దాడులు జరిగినా ఇప్పటి వరకు ఏ ఒక్కరిని అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వైకరిపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. కరణంరెడ్డి. నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్ర అద్యక్షులు సోము వీర్రాజు ఎమ్.ఎల్.సి పి.వి.ఎన్ మాధవ్ జిల్లా అధ్యక్షులు శ్రీ మేడపాటి రవీంద్ర గార్ల పిలుపు మేరకు దర్నా చేస్తున్నామని హిందువుల మనోభావాలను దెబ్బతీసే విదంగా మాట్లాడిన ఎమ్మిగనూరు శాసన సభ్యులు చెన్నకేశవ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాటా శ్రీను, సీనియర్ నాయకులు శశిదరన్ పిల్లై ,ఓబీసీ మోర్చా జిల్లా ప్రదాన కార్యదర్శి బొండా యల్లాజీ రావు ,జిల్లా ప్రదాన కార్యదర్శి పోలిమేర శ్రీనివాసరావు, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిరసపల్లి నూకరాజు, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రోహిణి,జిల్లా కార్యవర్గ సభ్యులు వెన్నా శ్రీరాంమూర్తి, సీనియర్ నాయకులు టేకేటి. పెంటయ్య జిల్లా కార్యదర్శి వర్రి లలిత , నున్నా.శ్రీరాంమూర్తి, వార్డు అద్యక్షులు కిలాడి ముసలయ్య, దీనంకొండ పావని, కోసూరు తాతారావు, చందు సత్తిబాబు, పుష్పలత,86వ వార్డు ప్రదాన కార్యదర్శి కృష్ణంరాజు, 64వ వార్డు ప్రదాన కార్యదర్శి పేర్ల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై హైకోర్టులో కేంద్రం అఫిడవిట్

అమరావతి: విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో బుధవారం అఫిడవిట్ దాఖలు చేసింది. కేంద్రం తన అఫిడవిట్‌లో పలు కీలక అంశాలను పొందుపరిచింది. స్టీల్‌ప్లాంట్‌లో ఉద్యోగులకు రాజ్యాంగ భద్రత ఉందనేది సరికాదని, అవసరమైతే ప్రభుత్వ ఉద్యోగులను తొలగిస్తామని పేర్కొంది. ఉద్యోగులు స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దనడం సరికాదని తెలిపింది. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేబినెట్ నిర్ణయం తీసుకుందని, స్టీల్‌ప్లాంట్‌ను 100శాతం ప్రైవేటీకరణ చేస్తామని అఫిడవిట్‌లో చెప్పింది. ఇప్పటికే బిడ్డింగ్‌లు ఆహ్వానించామని పేర్కొంది. అదే విధంగా విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై పిల్ వేసిన జేడీ లక్ష్మీనారాయణ విశాఖ ఎన్నికల్లో పోటీచేశారని, రాజకీయ లబ్ధి కోసమే ఆయన పిటిషన్ వేశారని తెలిపింది. ఈ పిటిషన్‌కు విచారణ అర్హత లేదని కేంద్రం ప్రభుత్వం ఏపీ హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS ., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com